TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు

– ఎడిటర్ డెస్క్ – 94906 17666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 160 శుక్రవారం, మే 15, 2026, పేజీలు - 08 వెల : 4/-

## ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు

# పరిష్కరిస్తాం



**ఖమ్మం జిల్లా, మే 14 :** రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ) స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. (గురువారం) కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందంర్భంగా మంత్రి ఉత్తమ్ మాటాడారు.ట్రాన్స్‌పోర్ట్, హమా లీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కారింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.

# నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం

## విద్యార్థుల భవిష్యత్ 'డీమానిటైజ్' అయిందన్న సీఎం

- నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన
- విద్యార్థుల భవిష్యత్ నిర్వీర్యం అయిందని ఆవేదన
- నిందితులు ఎవరైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్



**హైదరాబాద్ :** నీట్ యూజీ 2026 పేపర్ లీకేజీ వ్యవహారం ఇప్పుడు దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. పేపర్ లీక్ కావడంతో.. లక్షల మంది రాసిన నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా నీట్ పరీక్ష రద్దుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై పారదర్శకమైన విచారణను జరిపించాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు.. విద్యార్థులకు ద్రోహం.. వ్యవస్థీకృత అవినీతిలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య సారూప్యతలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు.నీట్ పరీక్ష రద్దు కావడంతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రాసిన 22.79 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారని తెలిపారు. ఈ క్రమంలోనే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం తరఫున సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. పేపర్ లీక్ ఘటనలు.. విద్యార్థుల భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపుతాయని.. వారి కెరీర్‌ను దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలోనే పరీక్షల నిర్వహణకు సంబంధించి.. విశ్వసనీయతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ఈనెల 3వ తేదీన దేశంలోని 551 నగరాల్లో.. విదేశాల్లోని 14 నగరాల్లో సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు.. పరీక్షకు హాజరయ్యారని.. ఇప్పుడు పేపర్ లీకులు, పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకల కారణంగా ఇప్పుడు మళ్లీ వారు తీవ్ర ఆందోళనలో పడినట్లు చెప్పారు. పేపర్ లీక్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. మరోసారి విద్యార్థులు ఇబ్బందులు పడకుండా కేంద్రం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఫార్ములా ఈ కారు కేసు

## జులై 31న విచారణకు హాజరవ్వాలని కేటీఆర్‌కు సమన్లు



**హైదరాబాద్:** ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు మరో ముగ్గురికి నాంపల్లి ఏసీబీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఫార్ములా ఈ–కారు రేసులో జూలై 31వ తేదీన విచారణకు హాజరు కావాలని సమన్లలో ఆదేశించింది. 2023 ఫిబ్రవరిలో హుస్సేన్ సాగర్ పరిసరాల్లో ఈకార్ రేసు నిర్వహించారు. దీనికోసం నిబంధనలకు విరుద్ధంగా విదేశీ సంస్థ అయిన ఎఫ్ఈఓకు నిధులు బదిలీ చేశారని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా అప్పటి పురపాలక మంత్రిగా ఉన్న కేటీఆర్, ముఖ్య కార్యదర్శిగా ఉన్న అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ సీఈగా విధులు నిర్వర్తించిన బీఎల్ఎన్ రెడ్డితో పాటు స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర్ రావు, ఎఫ్ఈఓ సంస్థను పలుమార్లు ప్రశ్నించారు.కేటీఆర్‌తో పాటు మరో నలుగురికి సమన్లు : హెచ్ఎండీఏ బ్యాంకు ఖాతాతో పాటు ఎఫ్ఈఓ ఖాతాకు నగదు బదిలీకి సంబంధించిన వివరాలు, ఇతర పత్రాలు సేకరించారు. ఏసీబీ అధికారులు ఇప్పటికే కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు కేసును విచారణకు స్వీకరించింది. విచారణలో భాగంగా ఏ1గా ఉన్న కేటీఆర్?తో పాటు మరో నలుగురికి సమన్లు జారీ చేసింది. ఏసీబీ అధికారులు దాఖలు చేసిన అభియోగపత్రం, నివేదిక, ఎఫ్ఐఆర్, ఇతర పత్రాలను పరిశీలించిన తర్వాత హెచ్ఎండీఏ నిధులు దుర్వినియోగమైనట్లు స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర్, ఎఫ్ఈఓ సంస్థతో కలిసి కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలపై ప్రాథమికంగా కేసు రుజువైందని ఏసీబీ కోర్టు పేర్కొంది. కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను అవినీతి నిరోధక చట్టం కింద, కిరణ్ మల్లేశ్వర్ రావు, ఎఫ్ఈఓ సంస్థ ప్రతినిధులను ఐపీసీ సెక్షన్ల కింద ఏసీబీ కోర్టు విచారణ నిర్వహించనుంది.

## శబరిమల కేసులో తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

**- మే 29లోపు లిఖితపూర్వక వాదనలకు అనుమతి**



శబరిమల: శబరిమల ఆలయంతో సహా వివిధ మతపరమైన ప్రదేశాల్లో మహిళల పట్ల వివక్ష, మతస్వేచ్ఛపై దాఖలైన పిటిషన్లపై తీర్పును సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో 9 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ కేసును 16రోజులపాటు విచారణ జరిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాదులు సి.ఎస్. వైద్యనాథన్, అభిషేక్ సింఘ్వి, ముకుల్ రోహత్గీ, ఇందిరా జైసింగ్‌ల వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది.

# పొదుపు బాటలో

## తెలుగు రాష్ట్రాల పాలకులు



**హైదరాబాద్:** ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడంతో పాటు ఇంధన పొదుపు దిశగా ఆం ధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ముఖ్య మంత్రులు కీలక అడుగులు వేశారు. విలాసాలకు స్వస్తి పలికి, పరిపా లనలో పొదుపును పాటించాలన్న లక్ష్యంతో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరియు ఏపీ మంత్రి నారా లోకేష్ తమ అధికారిక వాహన శ్రేణిని (కాన్వాయ్) భారీగా తగ్గించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇంధన వినియోగాన్ని తగ్గించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సూచనల నేపథ్యంలో ఈ నిర్ణయాలు వెలువడటం విశేషం.సాధారణంగా ముఖ్యమంత్రులు లేదా మంత్రులు పర్యటిస్తున్నారంటే పదుల సంఖ్యలో వాహనాలు, వందలాది మంది భద్రతా సిబ్బందితో రహదారులు కిక్కిరిసిపోతాయి. అయితే, ఈ సంస్కృతికి స్వస్తి పలికి ప్రజాధనాన్ని ఆదా చేసేందుకు తెలుగు రాష్ట్రాల నేతలు సిద్ధమయ్యారు.ప్రధాని సూచనతో చంద్రబాబు కీలక అడుగుపెట్రోల్, డీజిల్ ఉత్పత్తుల వాడకాన్ని తగ్గించాల ని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లా పర్యటనల సమయంలో తన వాహన శ్రేణిని 50 శాతం వరకు తగ్గించుకోవాలని ఆయన నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ మరియు ఇంటెలిజెన్స్ చీఫ్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భద్రతలో రాజీ పడకుండానే ఇంధన వినియోగాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.సగానికి తన కాన్వాయ్‌ను కుదించిన లోకేష్‌మంత్రి నారా లోకేష్ తన భద్రత కంటే పొదుపు చర్యలకే మొగ్గు చూపారు. ప్రస్తుతం ఆయనకు కేంద్ర ప్రభుత్వం తరపున సీఆర్ పీఎఫ్ భద్రతతో పాటు రాష్ట్ర ప్రభుత్వ జడ్ () కేటగిరీ భద్రత ఉంది. భద్రతా నిబంధనల ప్రకారం నిర్దిష్ట సంఖ్యలో వాహనాలు ఉండాల్సి ఉన్నప్పటికీ, వాటిని సగానికి తగ్గించాలని ఆయన అధికారులను ఆదేశించారు. దీనితో లోకేష్ వాహన శ్రేణి ఇకపై కేవలం రెండు వాహనాలకే పరిమితం కానుంది.

## తెలంగాణ ఇంటర్ విద్యలో కీలక మార్పులు
## 2026-27 నుంచి కొత్త విధానం అమలు




**హైదరాబాద్, మే 14 :** ఇంటర్ విద్యా విధానంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి కీలక మార్పులు చేపట్టేందుకు సిద్ధమైంది. 2026–27 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్, కాన్సెప్ట్ ఆధారిత అభ్యాసం పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసింది. కొత్త విధానంలో సైన్స్, మ్యాథ్స్, భాషా విభాగాల్లో పరీక్షల సరళి, మార్కుల విధానం, ప్రాక్టికల్స్ నిర్వహణలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి.ఫస్ట్ ఇయర్ నుంచే ప్రాక్టికల్స్.ఇప్పటి వరకు ఇంటర్ సెకండియర్‌లో మాత్రమే ప్రాక్టికల్స్ నిర్వహించగా, కొత్త విధానంలో ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రాక్టికల్స్ ప్రవేశపెట్టనున్నారు. ప్రత్యేకంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో ఫస్టియర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రాక్టికల్స్‌కు 15 మార్కులు..కొత్త విధానం ప్రకారం.. ఇంటర్ ఫస్టియర్‌లో, సెకండియర్‌లో 15 మార్కుల చొప్పున ప్రాక్టికల్స్ నిర్వహించనుంది. దీంతో విద్యార్థులు కేవలం థియరీకే పరిమితం కాకుండా ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. మ్యాథ్స్‌లో యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్.. మ్యాథమేటిక్స్ బోధనలోనూ కీలక మార్పులు తీసుకురానుంది. సంప్రదాయ పద్ధతికి బదులు గా యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌ను అమలు చేయనుంది. దీంతో విద్యార్థులు సూత్రాలను అర్థం చేసుకోవడం, సమస్య పరిష్కార నైపు ణ్యాలు పెంపొం దించుకోవడం, కాన్సెప్ట్ ఆధారిత విద్యనభ్యసించడం వంటి ప్రయోజ నాలు పొందే అవకాశం ఉంది.మ్యాథ్స్‌లో ఫైనల్ పరీక్ష మార్కుల తగ్గింపు..ప్రస్తుతం మ్యాథ్స్‌లో 75 మార్కులకు ఫైనల్ పరీక్ష నిర్వహిస్తుండగా, కొత్త విధానంలో దాన్ని 60 మార్కులకు తగ్గించనుంది. అవకాశం..ఈ కొత్త విధానంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొం తమేర తగ్గే అవకాశం ఉందని విద్యా నిపుణులు భావిస్తున్నారు. ఒక్క ఫైనల్ పరీక్ష ఆధారంగా కాకుండా, ఏడాది పొడవునా విద్యార్థుల పనితీరును అంచనా వేసే విధానం అమల్లోకి రానుంది.

## బండి భగీరథ్ పిటిషన్‌పై

# హైకోర్టులో విచారణ.



**హైదరాబాద్, మే 14:** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ దాఖలు చేసిన ముందస్తు, మధ్యంతర బెయిల్ పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో (గురువారం) సుదీర్ఘ విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, మధ్యంతర బెయిల్‌పై నిర్ణయాన్ని శుక్రవారం) వాయిదా వేయగా, ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వారం రోజుల పాటు వాయిదా వేసింది.విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక అంశాలను లేవనెత్తారు. కరీంనగర్‌లో బాధితురాలిపై తప్పుడు కేసు నమోదు చేశారని కోర్టుకు తెలిపారు. బాధితురాలి తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన సమయంలో, కరీంనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేశారని వివరించారు. నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడు కావడంతో ఈ కేసులో సాక్ష్యాధారాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పీపీ వాదించారు. అయితే, దీనిపై స్పందించిన హైకోర్టు.. 'ప్రతిసారీ నిందితుడు కేంద్ర మంత్రి కుమారుడని పదే పదే చెప్పాల్సిన అవసరం లేదు' అని వ్యాఖ్యానించింది.డిఫెన్స్ తరఫు న్యాయవాది కృష్ణకాంత్ వాదనలు:భగీరథ్ తరఫున అడ్వకేట్ కృష్ణకాంత్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో భగీరథ్‌పై 'పోక్సో' చట్టం వర్తించదని, ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలను కోర్టుకు సమర్పించామని తెలిపారు. యువతి మైనర్ అనే నెపంతో విచారణకు వెళ్లే సమయంలో భగీరథ్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని, అందుకే బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో మరింత పెరగనున్న ఎండలు..

# 45 డిగ్రీలకుపైనే ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్:** రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతోంది. ఉదయం 8 గంటలకే ఇంట్లో నుంచి కాలు బయటపెట్టాలంటేనే జనం జంకు తున్నారు. సాయంత్రం 5 గంటల వరకు భానుడి భగభగలు కొనసాగుతూనే ఉన్నాయి. మధ్యాహ్నం పూట రికార్డు స్థాయిలో ఉష్ణోగ్ర తలు నమోదవుతున్నాయి. ఉక్కపోతతో జనం తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు.. తాజాగా వాతావరణ శాఖ అధికారులు కీలక విషయాలు చెప్పారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత మరింత పెరగనున్నట్లు తెలిపారు. మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు ఏకంగా రెడ్ అలర్ట్ జారీ చేశారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.రానున్న 3 రోజుల పాటు ఉత్తర తెలంగాణలో సూర్యుడి ప్రతాపం తీవ్రరూపం దాల్చనున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. మరీ ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయడం పరిస్థితికి అద్దం పడుతోంది. ఇక రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అత్యధికంగా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటి నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు తీవ్ర హెచ్చరికలు చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరూ ఇళ్ల నుంచి మధ్యాహ్నం పూట బయటికి రావద్దని హెచ్చరికలు చేశారు. తప్పనిసరిగా బయటికి వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత కారణంగా వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మరీ ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, దీర్ఘకాలిక రోగులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. మరీ ముఖ్యంగా ఈనెల 16, 17, 18వ తేదీల్లో తెలంగాణ వ్యాప్తంగా వడగాలులు వీచే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

## ఘనంగా ముగిసిన మరిపెడ వ్యవసాయ కార్మిక సంఘం 10 వ మహాసభ

**- అధ్యక్ష కార్యదర్శులుగా బాణాల రాజయ్య ఎండి ఇమామ్ సాబ్**



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండపుడి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం 10 మహాసభ ఘనంగా ముగిసింది, ఈ మహాసభకు మాజీ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుండ గాని మధుసూదన్ అధ్యక్షత వహించగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఘాత మహాసభ నుండి ఈ మహాసభ వరకు పనిచేసిన అధ్యక్ష కార్యదర్శులకు మండల కమిటీ సభ్యులాకు గ్రామ కార్యదర్శులకు అభినందనలు తెలుపుతూ, ఘాత మూడు సంవత్సరాల నుండి మండలంలోని అనేక గ్రామాల్లో ఉన్న కూలీల కోసం పనిచేసే గిరిపురం, బాబూజీ గూడెం, తానంచర్ల,ఎల్లంపేట, అబ్బాయి పాలెం తదితర తండాలలో కూలీల రెట్ల ను గతం కన్నా పెంచామని తెలియజేశారు, ఈ దేశంలో, రాష్ట్రాల్లో పేదరికా జరిగే వరకు కూలీ,భూమి, పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు, ఈ మండలంలో పేదరిక నిర్మూలన జరగాలంటే వారి మీద రాష్ట్ర, కేంద్ర, ప్రభుత్వాలూ ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ఖచ్చితమైనటువంటి ప్రణాళిక రూపొందించి అభివృద్ధి చేయాలన్నారు కొత్తగా ఎన్నికైనటువంటి మండల కార్యవర్గంకూ వీరన్న శుభాకాంక్షలు తెలిపారు, అధ్యక్ష కార్యదర్శులుగా బాణాల రాజయ్య, ఎండి ఇమామ్ సాబ్, ఉపాధ్యక్షులుగా భయ్యా నీరజ, తాళ్ల ఎల్లమ్మ, కోశాధికారిగా పూలేపాక నవీన్, కమిటీ సభ్యులుగా యామిని నారాయణ సత్యం, బోడుపట్ల లచ్చమ్మ, వడ్లకొండ ఉప్పలయ్య నూ ఎన్నుకున్నారుఘాత మహాసభలో సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా ఉన్నటువంటి గుండ గాని మధుసూదన్ నూ భవిష్యత్తు అవసరాల నిమిత్తం ఈ సంఘం నుండి రిలీవ్ చేయడం జరిగింది అనీ వీరయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తాడికొండ అనంత చారి, తూము విజయ్,వీరారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సత్యం, సీతా వెంకన్న, అలీ శ్రీనివాస్ రెడ్డి, అమీనా, వడ్లకొండ తిరుపమ్మ, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామచంద్రస్వామి కి వెండి పూలమాలను బహుకరించిన బోడ వినీషా -మహేష్ దంపతులు



**ఖానాపురం మే14 (నమస్తే భారత్ ) :** ఖానాపురం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలోని రామచంద్ర స్వామికి బోడ వినీషా - మహేష్ దంపతులు 240 గ్రాముల వెండి పూలమాలను బహుకరించారు. ఖానాపురం మండల కేంద్రానికి చెందిన విద్యుత్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ నాగయ్య- శారద దంపతుల కుమార్తె బోడ వినీషా- మహేష్ దంపతులు 240 గ్రాముల వెండి పూలమాలను ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ ఆలయ చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు సమక్షంలో ఆలయ అర్చకులు నితీష్ శాస్త్రి వేదమంత్రాల నడుమ అందజేశారు.ఈకార్యక్రమంలో వడ్డె రాజశేఖర్, మచ్చిక శ్రీకాంత్, కామిశెట్టి సుధీర్, భూషణబోయిన శ్రావణ్, రాగం సతీష్, భూషణ బోయిన నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన

**వీరన్న పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలి.**

**సిహెచ్ శ్రీనివాస్**

**జిల్లాఅధ్యక్షులు.,**

**టియుడబ్ల్యూజే(ఐజేయు)**



**నమస్తే భారత్ :-కురవి** జర్నలిస్ట్ సమాజం ఆత్మగౌరవానికి భంగం కలిగించేవిధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ వీరన్న నాయక్ పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలని, జర్నలిస్ట్ లకు డాక్టర్ వీరన్న బహిరంగ క్షమాపణ చెప్పాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ..అంశంపై కురవి మండల జర్నలిస్ట్ లతో గురువారం మాట్లాడిన అనంతరం జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయి పదవిలో ఉండి.., బిజేపి ఎంపి తో కురవి ఆలయంలో పూజాకార్యక్రమంలో పాల్గొనడం.సెల్ఫీలు దిగడం డాక్టర్ వీరన్ననాయక్ బహిరంగంగానే చేసారన్నారు. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ కురవి మండలానికి చెందిన జర్నలిస్ట్ సహదేవ్ వార్త రాసాడని.., దానికి వివరణ ఇచ్చుకునే ప్రయత్నమో.., లేదంటే ఎందుకు సెల్ఫీలు దిగాల్సివచ్చిందో తెలియజేయకుండా.తానే జర్నలిస్ట్ లపై సోషల్ మీడియాలో ప్రతిదాడికి దిగాడని, సహదేవ్ తోపాటు..., జర్నలిస్ట్ లందరిని పలుచని చేసే విధంగా పోస్టింగ్ లు చేయడమేకాకుండా, జర్నలిస్ట్ ల సామాజిక గౌరవాన్ని, వృత్తిపరమైన విలువలను పట్టించుకోకుండా డాక్టర్ వీరన్న వ్యాఖ్యలు చేసారన్నారు. అయినప్పటికీ ఈ..విషయాన్ని వివాదం చేయకూడదని, కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే చర్చించాలని ఆలోచనతో కురవి మండల జర్నలిస్ట్ లు ప్రయత్నం చేసినా. డాక్టర్ వీరన్న పద్దతిలో మార్పురాలేదని, పార్టీ ముఖ్యనాయకులు చెప్పిన పట్టింపులేని దోరణితో వ్యవహరిస్తున్నాడని శ్రీనివాస్ అన్నారు. మార్పు రావాలని., చేసిన తప్పిదాన్ని తెలుసుకొవాలని, జర్నలిస్ట్ ల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని సిహెచ్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ జర్నలిస్ట్ లతో ఎంతో స్నేహపూర్వకంగా ఉంటారని వారి స్వంత నియోజకవర్గంలో కాంగ్రెస్ రాష్ట్రస్థాయి నాయకుని తీరు ఇలా ఉండడం విచారకరమని శ్రీనివాస్ తెలిపారు. సంఘటన జరిగి చాలారోజులైన ఇప్పటివరకు సంయమనంతోనే వ్యవహరించామని గుర్తుచేసారు. చేసిన తప్పును, పొరపాటు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోనట్లయితే..మొదట డోర్నకల్.నియోజకవర్గవ్యాప్తంగా తర్వాత మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆద్వర్యంలో జర్నలిస్ట్ లను అందరిని కలుపుకొని నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి హెచ్చరించారు.

# ఇరవెండి గ్రామంలో ఆత్మీయ భేటీ

**తాళ్లూరి పంచాక్షరయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని ఇరవెండి గ్రామం గురువారం రాజకీయ, సామాజిక వర్గాల సందడితో కళకళలాడింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గ్రామానికి విచ్చేసి తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు.రాజకీయ జీవితంలో నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలానికి చేరుకుని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా ఇరవెండి గ్రామానికి చేరుకుని పంచాక్షరయ్య నివాసంలో ఆత్మీయంగా భేటీ అయ్యారు. మంత్రి రాక సందర్భంగా గ్రామ ప్రజలు, అభిమానులు, ట్రస్టు సభ్యులు ఉత్సాహంగా స్వాగతం పలికారు. పంచాక్షరయ్య కుటుంబ సభ్యులు సంప్రదాయబద్ధంగా ఆహ్వానించి మంత్రికి ఘన స్వాగతం అందించారు. తన నివాసానికి విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తాళ్లూరి పంచాక్షరయ్య శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడిగా తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సేవలను పంచాక్షరయ్య అభినందించినట్లు సమాచారం. అదే విధంగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్న తాళ్లూరి పంచాక్షరయ్య సేవలను మంత్రి ప్రశంసించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలు, రైతుల పరిస్థితులు, సాగునీటి అవసరాలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై ఇద్దరూ కొద్దిసేపు చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా కలిసి పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ఇరవెండి గ్రామంలో జరిగిన ఈ ఆత్మీయ భేటీ స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మంత్రిని కలిసేందుకు పెద్ద సంఖ్యలో స్థానిక నాయకులు, అభిమానులు, గ్రామ ప్రజలు అక్కడికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరుపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, తాళ్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటనతో ఇరవెండి గ్రామంలో ఉత్సాహ వాతావరణం నెలకొంది. రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు భేటీని విశేషంగా చర్చించుకున్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)** భద్రాచలం, మే 14: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన మంత్రికి దేవస్థానం ఈవో దామోదర్ రావు, అర్చక స్వాములు దేవస్థాన సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద పూజలు నిర్వహించిన మంత్రి అనంతరం గర్భగుడిలో ప్రత్యేక సేవల్లో పాల్గొన్నారు. తర్వాత లక్ష్మీ తాయారు అమ్మవారిని, ఆంజనేయస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు స్వామివారి పట్టు వస్త్రాలు, జ్ఞాపికను అందజేసి ఆశీర్వచనాలు అందించారుఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రాచలం క్షేత్రం దక్షిణ భారతదేశానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా శ్రీరామ భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందన్నారు. ప్రతి ఇంటిలో, ప్రతి గ్రామంలో కళ్యాణాలు జరుపుకునే కలియుగ రాముడు భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి అని పేర్కొన్నారు. 1986లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో భద్రాచలం అభివృద్ధికి విశేష కృషి జరిగిందని, అదే ఏడాది మే 14న తాను మంత్రిగా ప్రమాణస్వీకారం చేశానని మంత్రి గుర్తు చేసుకున్నారు. తాను ఏ ప్రభుత్వంలో ఉన్నా భద్రాచలం పట్టణం, మన్యం ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి పనిచేశానన్నారు. ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో భద్రాచలం దేవస్థానం పునరుద్ధరణ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. సుమారు రూ.350 కోట్లతో అభివృద్ధి పనులకు భూమిపూజ ఇప్పటికే జరిగిందని, ఈ నెలలోనే పనులు ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని వెల్లడించారు.ఆగమశాస్త్రం, వేద పండితుల సూచనలకు అనుగుణంగా క్షేత్రాభివృద్ధి చేపడతామని మంత్రి స్పష్టం చేశారు. భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తూ భద్రాద్రి పుణ్యక్షేత్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో కూడా భక్తులకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. దేవస్థానం, ఇరిగేషన్, ఆర్అండ్‌బి శాఖల అధికారులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పనుల పురోగతిపై సమీక్షిస్తామని చెప్పారు. పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రసాద్ పథకం పనులు కూడా భక్తులకు ఆటంకం కలగకుండా సమన్వయంతో కొనసాగిస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెల్లం వెంకట్రావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం సోడా చైర్మన్ పువ్వాడ దుర్గాప్రసాద్, సర్పంచ్ పూణెం కృష్ణ, భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# రహదారిపై మృత్యుపాశాలుగా మారుతున్న భారీ వాహనాలు--తక్షణమే నిషేధం విధిస్తూ సర్పంచ్ బోడ బాలు నాయక్ సంచలన నిర్ణయం





**నమస్తేభారత్:టేకులపల్లి,మే 14** "ప్రజల ప్రాణాల కంటే మాకు ఏదీ ముఖ్యం కాదు.రోడ్డు పక్కన అక్రమంగా నిలిపే వాహనాలు అమాయకుల పాలిట యమపాశాలుగా మారుతుంటే చూస్తూ ఊరుకోలేం"అని టేకులపల్లి గ్రామ సర్పంచ్ బోడ బాలు నాయక్ ఉద్వేగభరితంగా ప్రకటించారు.టేకులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు,మరెన్నో కుటుంబాలు వీధిన పడకుండా చూసేందుకు ఆయన అత్యంత కఠినమైన నిర్ణయాలను తీసుకున్నారు.గత 20 రోజులుగా టేకులపల్లి పరిధిలోని భారత్ పెట్రోల్ బంక్ నుండి గోలియతండ హెచ్.పి.పెట్రోల్ బంక్(సేవాలాల్ గుడి)వరకు గల ప్రధాన రహదారి రక్తసిక్తమవుతోంది.ఈ స్వల్ప వ్యవధిలోనే 10 ఘోర ప్రమాదాలు జరగడం పాలకవర్గాన్ని,స్థానిక ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.ముఖ్యంగా నిన్న రాత్రి మూడ్ నాగేష్ యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది.ఇటీవల జరిగిన ప్రమాదంలో స్థానిక హోల్‌సేల్ వ్యాపారి రాయల రాజేష్ మృత్యువాత పడటం తీరని లోటని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.కష్టపడి పని చేసుకునే వ్యక్తి ఇలా అకాల మరణం చెందడం ఆ కుటుంబానికి మాత్రమే కాదు,మొత్తం గ్రామానికే పెద్ద దెబ్బ అని ఆయన పేర్కొన్నారు.అలాగే,రోడ్డు ప్రమాదాల్లో మూగజీవాలైన రెండు బర్రెలు మృతి చెందడం కూడా ట్రాఫిక్ అస్తవ్యస్తతకు నిదర్శనమని ఆయన అన్నారు.రహదారికి వాహనాలను(లారీలు, ట్రక్కులు,కంటైనర్లు)నిలపడం వల్ల రోడ్డు ఇరుకుగా మారుతోంది.ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం,మలుపుల వద్ద అవగాహన లోపించడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.ఈ పరిస్థితిని సమీక్షించిన సర్పంచ్,నేటి నుండి సేవాలాల్ గుడి వరకు ఎటువంటి భారీ వాహనాలను నిలపడంపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు.ఈ నిషేధం కేవలం హెచ్చరిక మాత్రమే కాదు,దీని వెనుక చట్టబద్ధమైన అధికారాలు ఉన్నాయని సర్పంచ్ గుర్తు చేశారు.తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 ప్రకారం గ్రామ పంచాయతీకి ఈ అధికారాలు ఉన్నాయి.చట్టంలోని సెక్షన్ల ప్రకారం గ్రామ పరిధిలోని ప్రజల ప్రాణాలకు,ఆస్తులకు హాని కలిగించే ఏ చర్యలనైనా అడ్డుకునే అధికారం పంచాయతీకి ఉంది.రహదారులపై రాకపోకలకు అడ్డుగా ఉండే వాహనాలను లేదా ఇతర వస్తువులను తొలగించే అధికారం,వాటిపై జరిమానా విధించే అధికారం గ్రామ పంచాయతీకి కల్పించబడింది.నిబంధనలు ఉల్లంఘించే వాహన యజమానులకు మొదటి విడతగా భారీ జరిమానా,ఈ సమస్య పరిష్కారానికి కేవలం పంచాయతీ మాత్రమే కాకుండా,మండల స్థాయి అధికారులు కూడా కదలాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.పదే పదే ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేసేలా పోలీసు శాఖకు సిఫార్సు చేయడం జరుగుతుంది.ఈ బ్లాక్ స్పాట్ వద్ద నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించి,అక్రమంగా నిలిపే వాహనాలపై కేసులు నమోదు చేయాలి.మండల యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి,ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి.ఈ ప్రాంతాన్ని అత్యంత ప్రమాదకరమైన జోన్‌గా ప్రకటించి,తక్షణమే స్పీడ్ బ్రేకర్లు,రేడియం సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు."డ్రైవర్ సోదరులకు నా విన్నపం ఒకటే...మీరు రోడ్డు పక్కన బండి ఆపి విశ్రాంతి తీసుకునే నిమిషం కాలం,ఇంకొకరి జీవితాంతం విశ్రాంతికి కారణం కాకూడదు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదు.నియమాలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు."అని బాలు నాయక్ స్పష్టం చేశారు.టేకులపల్లి గ్రామ అభివృద్ధికి,ప్రజల రక్షణకు తాము కట్టుబడి ఉన్నామని,ఈ నిర్ణయానికి ప్రజలందరూ,వాహనదారులు సహకరించాలని సర్పంచ్ కోరారు.ప్రమాద రహిత టేకులపల్లిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని,అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయిస్తామని ఆయన హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలోనే నాణ్యమైన విద్య

**- సీతారాంపురం సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బూరి సునీల్ కుమార్**






**నమస్తే భారత్ :-మరిపెడ**
ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని సీతారాంపురం సముదాయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బూరి సునీల్ కుమార్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ తల్లి తండ్రుల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రెండు జతల యూనిఫారాలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, విద్యార్థులకు వారంలో మూడుసార్లు కోడిగుడ్లు రాగిజావ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నత విద్యార్హతలు కలిగి అంకిత భావంతో పనిచేస్తున్నారని అన్నారు. బడి ఈడు పిల్లలందరిని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు. విద్యావారోత్స వాలలో భాగంగా సీతరాంపురం లో బడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లింగాల మహేష్. గౌడ్,వెంకటేశ్వరరావు ,సందీప్. కుమార్,కవిత, ఆదిలక్ష్మి,సారిక తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ మంత్రిగా రాజీనామా చేయాలి

**సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ డిమాండ్**





**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
బీజేపీ, బిఆర్ఎస్ నాయకులను చూస్తే మహిళలు బయపడుతున్నారు కేంద్ర మంత్రిగా బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి అని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ డిమాండ్ చేశారు. ఈరోజు మేడారం చెర్ప రవీందర్ మాట్లాడుతూ హిందూ మహిళాని రేప్ చేసిన బండి సంజయ్ కొడుకు  బండి భగీరత్ హానీ ట్రాప్ పేరుతో పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయి అని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయ్ అని దొంగ నాకొడుకుని వెంటనే అరెస్ట్ చేయాలి అని, తాడ్వాయి మండలంలో బీజేపీ బిఆర్ఎస్ నాయకులను మహిళాలు చూసి భయపడుతున్నారు అని బీజేపీ, బిఆర్ఎస్ పరిపాలనలోనే ఎక్కువ రేప్ కేసులు జరిగాయి అని, బీజేపీ తెరాస నాయకులె రేప్ కేసులలో ఉంటున్నారు అని అన్నారు.

# నూతనంగా ప్రారంభించిన గుంతకల్--మార్కాపురం రైళ్లను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలి

**- రైల్వే స్టాపింగ్,రిజర్వాయర్ నిర్మాణం కోసం ఎంపీ,ఎమ్మెల్యేలను కలిసిన తుగ్గలి నవీన్ రెడ్డి.**



**తుగ్గలి మే 14(నమస్తే భరత్):-** ఈనెల 12వ తేదీన నూతనంగా ప్రారంభించిన గుంతకల్ -- మార్కాపురం (57407), మార్కాపురం-- గుంతకల్ (57408) రైళ్లను తుగ్గలి రైల్వే స్టేషన్ నందు నిలపాలని కర్నూలు జిల్లా ఎంపీ బస్తిపాటి నాగరాజుకు,పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శాంబాబుకు పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి గురువారం రోజున వారి స్వగృహాలకు వెళ్లి వారిని ఘనంగా సన్మానించి వినతి పత్రాన్ని అందజేశారు.సుదూర ప్రాంతాల ప్రజలు తుగ్గలి రైల్వే స్టేషన్ నందు రైల్వే సేవలను ఎంతో వినియోగించుకుంటున్నారని, ఆస్పత్రులకు వెళ్లేవారు రైల్వే సేవలను చక్కగా వినియోగించుకుంటున్నారని ఆయన తెలియజేశారు.తుగ్గలి రైల్వే స్టేషన్ నుండి టికెట్ల రూపంలో రైల్వేకు మంచి ఆదాయం కూడా వస్తుందని ఆయన తెలియజేశారు. దీనిపై స్పందించిన ఎంపీ,ఎమ్మెల్యే లు తుగ్గలి నందు రైలు ఆగేలా తగిన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సంబంధిత రైల్వే అధికారులతో ఫోన్ నందు మాట్లాడి తుగ్గలి నందు ఆ రైళ్లను ఆపాలని రైల్వే అధికారులకు సూచించినట్లు బిజెపి నాయకులకు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.అదేవిధంగా పత్తికొండ,మద్దికేర,తుగ్గలి మండలాల రైతులు,ప్రజల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని రిజర్వాయర్ నిర్మాణం కొరకు ఎంపీ,ఎమ్మెల్యేలకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ రిజర్వాయర్ అంశాన్ని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి,జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లి మూడు మండలాల ప్రజల నీటి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీ,ఎమ్మెల్యేలను కోరినట్లు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.ఈ అంశాలపై సానుకూల ంగా స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా శుక్రవారం రోజున గుంతకల్ మార్కాపురం రైలు నిలుపుదల విషయంపై గుంతకల్ డిఆర్ఎం ను కలసి మర్యాదపూర్వకంగా కలిసి తుగ్గలి గ్రామ ప్రజల తరఫున గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేయునట్లు బిజెపి నాయకులు నవీన్ రెడ్డి తెలియజేశారు. తుగ్గలి నందు రైలు నిలుపుదల కొరకు, రిజర్వాయర్ నిర్మాణంతో త్రాగు మరియు సాగు నీరు సమస్య లేకుండా ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తానని తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తుగ్గలి మండలా ధ్యక్షులు లక్ష్మన్న,మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మణస్వామి, అనిల్ రెడ్డి,ఆటో యూనియన్ లీడర్ శేఖర్,సాలప్ప, గౌడ్,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి అని అంటున్నసర్పంచ్ దిడ్డి మోహన్ రావు

**- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని కాటాపూర్ సర్పంచ్ దిడ్డి మోహన్ రావు అన్నారు**



**.ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
కాటాపూరములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో  గురువారం సర్పంచ్, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు, మహిళ సంఘాలు మన ఊరు మన బడి కార్యక్రమాన్ని నిర్వహించారుఅనంతరం సర్పంచ్ దిడ్డి మోహన్ రావు మాట్లాడుతూ ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మన కాటాపూర్ స్కూల్ 100 % రిజల్ట్స్ సాధించిందిఅలాగే కాటాపూర్ విద్యార్థిని మహమ్మద్ కౌనేన్ మండల స్థాయిలో 1st ర్యాంక్ సాధించిందని సర్పంచ్ దిడ్డి మోహన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు సయ్యద్ హుస్సేన్ రజాక్, యాదిరెడ్డి,పల్నాటి ముకుందం రహిమాన్ యూత్ నాయకులు తడక హరీష్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుంచి కోలేటి సస్పెన్షన్

**పార్టీ వ్యతిరేక కార్యకలాపాలే కారణం: మండల అడహాక్ కమిటీ**



**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
పినపాక, మే 14: పార్టీ సిద్ధాంతాలు, కార్యకలాపాలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు పినపాకకు చెందిన కోలేటి భవానీశంకర్‌ను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మండల బీఆర్ఎస్ అడహాక్ కమిటీ ప్రకటించింది. గురువారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో నిర్వహించిన ముఖ్య కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల అడహాక్ కమిటీ అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీ మంత్రిని ప్రశంసిస్తూ ప్రెస్‌నోట్లు విడుదల చేయడం, ప్రెస్‌మీట్లు నిర్వహించడం పార్టీ వ్యతిరేక చర్యగా భావించామని తెలిపారు. ఇతర మండలాల బీఆర్ఎస్ నాయకులకు ఫోన్లు చేసి కాంగ్రెస్ పార్టీ మంత్రిని కలవాలని, సంబరాల్లో పాల్గొనాలని కోరడం కూడా పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మంత్రిని పొగడుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వంటి చర్యల నేపథ్యంలోనే భవానీశంకర్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై కోలేటి భవానీశంకర్‌కు బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి భద్రయ్య, దాట్ల వాసుబాబు, పీఏసీఎస్ చైర్మన్ రవివర్మ, పోలిశెట్టి సత్తిబాబు, గుమ్మడి గాంధీ, రాయల బాబు, బత్తుల వెంకటరెడ్డి, దొడ్డా శ్రీనివాస్ రెడ్డి, కొండేరు నాగభూషణం, ముక్కు నాసర్ రెడ్డి పాల్గొన్నారు.

# బయ్యక్కపేట ప్యాక్స్ సెంటర్‌లో ప్రశాంత వాతావరణంలో వరి బస్తాల లోడింగ్

**- రైతులకు భరోసా ఇచ్చి వరి బస్తాల లోడింగ్ సజావుగా సాగేలా పోలీసుల నిఘా.**
**- లారీ యూనియన్ సహకారంతో బయ్యక్కపేటలో వరి తరలింపు ప్రారంభం**
**- విధినిర్వహణలో ఆదర్శంగా నిలిచిన మేడారం నార్లపుర్ ఎస్ఐ అచ్చ కమాలకర్.**



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
ములుగు జిల్లా, ఎస్ ఎస్ తాడ్వాయి మండలబయ్యక్కపెట ప్యాక్స్ సెంటర్ వద్ద వరి బస్తాల లోడింగ్ పనులు ఎస్.ఐ. నార్లాపూర్  పర్యవేక్షణలో ప్రశాంతంగా సాగాయి.రైతులు లారీలు లేక  ఇబ్బంది పడటంతో లారీ యూనియన్ వారితో మాట్లాడి ఒక లారీనీ పిలిపించి లోడ్ చేయించడం జరిగింది అదే విధంగా  ప్రతి రోజు ఒక లారీ వచ్చే విధంగా చొరవ తీసుకోవడం జరిగింది .దీనితో  రైతులు కూడా ఎస్ఐ  చొరవను చూసి హర్షం వ్యక్తం చేశారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

**ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్. కొమ్ము అశోక్ ఏ ఏ పి సి  చైర్మన్ దేసోజ్ పుష్పమ్మ**
**పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ అయిన జి. అనితాదేవి**




**నమస్తే భారత్ :-మరిపెడ**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్  తానంచర్ల మరియు పీఎంశ్రీ ఎంపీపీస్ తానంచర్ల పాఠశాలలు సంయుక్తంగా  నిర్వహించాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ శ్రీ  కొమ్ము అశోక్ ,  ఏ ఏ పి సి  చైర్మన్ దేసోజ్ పుష్పమ్మ , ఎస్ హెచ్ సి సభ్యులు, తల్లిదండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.  బడిబాట కార్యక్రమం నిర్వహించిన అనంతరం జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ఈ సంవత్సరం పదవ తరగతిలో స్కూల్ టాపర్ గా నిలిచిన విద్యార్థులు ధరావత్ సంజన, ధరావత్ చంటి, గుగులోత్ జ్యోతిని సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ  అయిన జి. అనితాదేవి మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులై బయటకు వెళ్లే విద్యార్థులకన్నా పాఠశాలలో నూతనంగా ప్రవేశాలు పొందే వారి సంఖ్య ఎక్కువగా ఉన్నపుడే ఈ బడిబాట విజయవంతం అయినట్లవుతుందన్నారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు  ఏ ఏ పి సి సభ్యులు మరియు స్వయం సహాయక సభ్యుల సహకారం కావాలన్నారు.  చదువుల నాణ్యత మరియు వెనుకబడిన విద్యార్థుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటామని, ఉదయం,  సాయంత్రం అదనపు గంటలు స్టడీ అవర్స్ నిర్వహించడానికి మా ప్రాథమిక పాఠశాలతో సహా మా హైస్కూల్ ఉపాధ్యాయ బృందం సంసిద్ధంగా ఉందని, ఒక్కసారి మా ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం ఉంచి చూడాలని, ఏమైనా నాణ్యత పరంగా మీరు ఊహించిన మార్పులు రాకపోతే మీ పిల్లలను మీరు నిరభ్యంతరంగా తీసుకుని వెళ్ళవచ్చునని అన్నారు ఈ సందర్భంగా నూతన అడ్మిషన్స్ విషయంలో తప్పక సహరిస్తామని ముఖ్య అతిథులు హామీ ఇవ్వడం జరిగింది.

## తెలంగాణ, ఏపీ సహా 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 'సర్' మూడో దశ



**న్యూఢిల్లీ:** దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల 'ప్రత్యేక విస్తృత సవరణ' (సర్) మూడవ దశను ప్రారంభించనున్నట్లు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) గురువారం ప్రకటించింది. హిమాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లడఖ్ మినహా దేశం మొత్తం 'సర్' పరిధిలోకి వస్తుందని ఈసీ వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, జార్ఖండ్, కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు, దేశ రాజధాని ఢిల్లీ, చండీగఢ్, దాద్రా- నగర్ హవేలి- దమన్-దియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడో దశ 'సర్' ప్రక్రియ నిర్వహించనున్నారు. తెలంగాణ వార్తలు

కాగా, 'సర్' మూడో దశలో భాగంగా 3.94 లక్షల మందికి పైగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), జనాభా గణనకు రాజకీయ పార్టీలు నియమించిన 3.42 లక్షల మంది బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏల) సహాయంతో ఇంటింటికి వెళ్లి 36.73 కోట్ల మంది ఓటర్ల వివరాలు తనిఖీ చేస్తారని ఈసీ తెలిపింది. మే 30 నుంచి అక్టోబర్ 14 వరకు 'సర్' మూడో దశ ప్రక్రియ జరుగుతుందని పేర్కొంది. జూలై 5 నుంచి అక్టోబర్ 21 వరకు ముసాయిదా ఓటర్ల జాబితాల ఈసీ వెల్లడించింది.

# సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం

**హైదరాబాద్, మే 14:** సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టారు. 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్లను మహిళలు నడపనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్ల నిర్వహణ కోసం మహిళలకు అవకాశం కల్పించారు. ఇప్పటికే 13 మంది మహిళా ఉద్యోగులు.. భారీ వాహనాల డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేశారు. సిరిసిల్లలోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ ద్వారా మహిళలకు ఉచితంగా ఈ శిక్షణ అందించారు. త్వరలో విడుదల కానున్న డంపర్ ఆపరేటర్ పోస్టుల్లో మహిళలకు అవకాశం ఇవ్వనున్నారు. పురుషులకు మాత్రమే పరిమితమైన ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఇప్పటికే బెల్లంపల్లి ఖైరీగూడ గనిలో మహిళలతోనే బ్లాస్టింగ్ విభాగం నిర్వహణ చేపట్టారు. సింగరేణిలో తొలి మహిళా రెస్క్యూ జట్టును అధికారులు ఏర్పాటు చేశారు.




# రాష్ట్రంలో మరింత పెరగనున్న ఎండలు.. 45 డిగ్రీలకుపైనే ఉష్ణోగ్రతలు.. పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

**హైదరాబాద్, మే 14:** తెలంగాణలో రానున్న రోజుల్లో భానుడి ప్రతాపం మరింత పెరగనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తీవ్ర హెచ్చరికలు చేశారు. అత్యధికంగా 45 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు చెప్పారు. దీంతో రాష్ట్రంలోని కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. వడగాల్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతోంది. ఉదయం 8 గంటలకే ఇంట్లో నుంచి కాలు బయ టపెట్టాలంటేనే జనం జంకు తున్నారు. సాయ ంత్రం 5 గంటల వరకు భానుడి భగభగలు కొనసాగుతూనే ఉన్నాయి. మధ్యాహ్నం పూట రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవ ుతున్నాయి. ఉక్కపోతతో జనం తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు.. తాజాగా వాతా వరణ శాఖ అధికారులు కీలక విషయాలు చెప్పారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత మరింత పెరగనున్నట్లు తెలిపారు. మరీ ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు ఏకంగా రెడ్ అలర్ట్ జారీ చేశారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రానున్న 3 రోజుల పాటు ఉత్తర తెలంగాణలో సూర్యుడి ప్రతాపం తీవ్రరూపం దాల్చ నున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. మరీ ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ




చేయడం పరిస్థితికి అద్దం పడుతోంది. ఇక రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అత్యధికంగా ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటి నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అధికారులు తీవ్ర హెచ్చరికలు చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.

అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరూ ఇళ్ల నుంచి మధ్యాహ్నం పూట బయటికి రావద్దని హెచ్చరికలు చేశారు. తప్పనిసరిగా బయటికి వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండల తీవ్రత కారణంగా వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మరీ ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, దీర్ఘకాలిక రోగులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. మరీ ముఖ్యంగా ఈనెల 16, 17, 18వ తేదీల్లో తెలంగాణ

వ్యాప్తంగా వడగాలులు

వీచే తెలిపారు.

## రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



**వరంగల్ :** పూర్వికుల ఆస్తిని తన పేరుపై మ్యూటేషన్ కోసం సంప్రదించిన బాధితుడి నుంచి లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తహసీల్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న జి రాంబాబు బాధితుడి నుంచి రూ. 10 వేలు తీసుకుంటుండగా గురువారం వరంగల్ రేంజ్ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నగదును స్వాధీనం చేసుకుని ఆర్ఐపై కేసు నమోదు చేసి వరంగల్ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీబీ అధికారులు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 అనే నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వాట్సప్ నంబర్ 9440446106కు సూచించారు.

## కరీంనగర్ నగల దుకాణం దోపిడీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్




**హైదరాబాద్ :** కరీంనగర్‌లో సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెల్లరీ నగల దుకాణం దోపిడీ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం వివరాలను మీడియాకు వెల్లడించారు. మొత్తం 161 తులాల బంగారం, 112 క్యారెట్ల వజ్రాభ రణాలు చోరీకి గురయ ్యాయన్నారు. బంగారం దోపిడీ కేసులో సుబోధ్ సింగ్ ప్రధాన నిందితుడు అని పోలీసులు తెలిపారు. దోపిడీ తర్వాత రైలు, బస్సు ద్వారా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. దోపిడీకి రెండు నెలల క్రితమే రెక్కీ నిర్వహించారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్‌పై పలు రాష్ట్రాల్లో కేసులు ఉన్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ ఝార్ఖండ్ రాష్ట్రాల్లో సుబోధ్ సింగ్ ముఠా చోరీలకు పాల్పడిందన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను సీపీ అభినందించారు.

## బండి భగీరథ్ పోక్సో కేసు.. హైకోర్టులో లాయర్ల మధ్య గొడవ.. జడ్జి తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్, మే 14:** తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పోక్సో కేసులో బండి భగీరథ్ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సమయంలో లాయర్లు సంయమనం కోల్పోయారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో.. వెంటనే న్యాయమూర్తి స్పందించి.. తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. లాయర్లకు సంయమనం లేకపోతే.. కేసును మరో బెంచ్‌కు మార్చుకో వాలని హితవు పలికారు. దీంతో కొద్దిసేపు కోర్టులో హైడ్రామా నడిచింది. బండి భగీరథ్ పోక్సో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టులో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. బాధితురాలి తరఫున వాదినలు చేస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వర రావు.. బండి భగీరథ్‌ను ఉద్దేశించి క్రిమినల్ అని సంబోధించడం తీవ్ర దుమారానికి కారణం అయింది. లాయర్ నాగేశ్వర రావు తీరు పట్ల బండి భగీరథ్ తరఫున వాదనలు వినిపిస్తున్న లాయర్ నిరంజన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం చెప్పారు. కేసులో నేరం నిరూపణ అయ్యే వరకు తన క్లైయింట్‌ను క్రిమినల్ అని సంబోధించకూడదని పేర్కొన్నారు. దీంతో వారిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే కల్పించుకున్న జడ్జి.. వారిద్దరి తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

బండి భగీరథ్?పై నమోదైన పోక్సో కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ విషయంలో ఇరుపక్షాల మధ్య వాడీవేడీ వాదనలు చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా బండి భగీరథ్‌ను క్రిమినల్ అంటూ.. బాధితురాలి తరఫు లాయర్ సంబోధించడం వాగ్వాదానికి దారి తీసింది. ఆ లాయర్ చేసిన వ్య?ఖ్యల పట్ల బండి భగీరథ్ తరఫు లాయర్ తీవ్ర అభ్యంతరం చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇరువురు లాయర్ల మధ్య కోర్టులో జడ్జి ముందే తీవ్ర వాగ్వాదం జరిగింది.




దీంతో న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ.. నేర రుజువు అయ్యే వరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏ వ్యక్తిని కూడా నేరస్థుడు అనకూడదని తేల్చి చెప్పారు. లాయర్లు కోర్టులో సంయమనంతో లేకపోతే ఈ పిటిషన్‌ను ఇంకో బెంచ్‌కు మార్చుకోవచ్చని జడ్జి సూచించారు. దీంతో ఇద్దరు లాయర్లు శాంతించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇక ఈ కేసులో బాధితురాలిగా పేర్కొంటున్న అమ్మాయి వయసు.. 18కి పైనే ఉంటుందని.. బండి భగీరథ్ తరఫు లాయర్ కేసు విచారణ సందర్భంగా వాదనలు వినిపించారు. 2021లో ర్యాష్ డ్రైవింగ్‌లో పట్టుబడినప్పుడు ఆమె వయసు 15 ఏళ్లు అని పోలీసుల ఛార్జిషీట్‌లో పేర్కొన్నారని.. అలా చూస్తే.. ఆమె ఇప్పుడు 20 ఏళ్లు ఉంటుందని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఛార్జిషీట్.. ఆమె బర్త్ సర్టిఫికెట్లలో వేర్వేరు డేట్ ఆఫ్ బర్త్‌లు ఉండటం పట్ల హైకోర్టు ప్రశ్నించింది. ఈ క్రమంలోనే బాధితురాలి నిజమైన పుట్టిన తేదీని నిర్ధారించేందుకు ఆమె బర్త్ సర్టిఫికెట్లను పరిశీలించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## కరీంనగర్ జ్యువెలరీ షాప్ చోరీ కేసు.. 2 నెలల క్రితమే 4 ప్రాంతాల్లో రెక్కీ.. ఛేదించిన పోలీసులు

**కరీంనగర్ :** రాష్ట్రంలో పెను సంచలనం రేపిన కరీంనగర్ జ్యువెలరీ షాప్ చోరీ ఘటనలో పోలీసులు కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. మరికొంతమంది నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని పేర్కొన్నారు. దొంగతనం కేసులో 2 నెలల క్రితమే నిందితులు.. 4 ప్రాంతాల్లో రెక్కీ నిర్వహి ంచారని తెలిపారు. ఈ దొంగతనంలో మొత్తం 13 మంది నిందితులు ఉన్నారని.. 161 తులాల గోల్డ్, 112 క్యారెట్ల వజ్రాలు ఎత్తుకె ళ్లినట్లు చెప్పారు. కరీంనగర్ జ్యువెలరీ షాప్ చోరీ కేసును చేధించిన పోలీసులుతెలంగాణ రాష్ట్రవ్యా ప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ షాప్ కేసును ఎట్టకేలకు పోలీసులు చేధించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన కరీంనగర్ పోలీ సులు.. తాజాగా మీడియా ముందు ప్రవే శపెట్టి.. వివరాలను వెల్లడించారు. ఆ నిం దితుల నుంచి పిస్టల్స్, వెహికల్స్, భారీగా ఆభరణాలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్‌లో చోరీ చేసిన తర్వాత ఆ నగలు తీసుకుని పశ్చిమ బెంగాల్‌కు దొంగలు పరా ర్యారని పేర్కొన్నారు. నిందితులను బిహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అదుపులోకి తీసు కున్నట్లు తెలిపారు. ఈ కేసులో బిహార్‌కు చెందిన 'ది గోల్డెన్ తీఫ్' సుబోద్ సింగ్ మాస్టర్ మైండ్‌గా గుర్తించిన పోలీసులు.. అతడు పరా రీలో ఉన్నట్లు తెలిపారు. ఈ బంగారం చోరీలో ప్రత్యక్షంగా, పరోక్షంగా మొత్తం 13 మంది నిందితులు పాల్గొన్నట్లు కరీంనగర్ సీపీ గౌష్ ఆలం వెల్లడించారు. ఈ ఘటనలో ప్రత్యక్షంగా ఐదుగురు దొంగలు పాల్గొన్నారని.. ఇప్పటి వరకు ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గ్యాంగ్ లీడర్ సుబోద్ సింగ్ సహా 10 మంది నిందితుల ఆచూకీ ఇంకా దొరకలేదని పేర్కొన్నారు. పీఎంజే జ్యువెలరీ షాప్‌లో జరిగిన దొంగతనంలో మొత్తం 161 తులాల




బంగా రంతోపాటు.. 112 క్యారెట్ల వజ్ర ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు పోలీసులు వెల్లడించారు. దోపిడీకి ముందు ఈ నిందితులు ధర్మపురిలో ఆశ్రయం పొందినట్లు చెప్పారు. దొంగతనం తర్వాత వీరంతా 3 టీంలుగా విడిపోయి.. ధర్మపురి వద్ద తమ వాహనాలను వదిలేసి పారిపోయినట్లు తెలిపారు. అక్కడి నుంచి రైలు, బస్సు ద్వారా ఇతర రాష్ట్రాలకు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ ముగ్గురు నిందితుల నుంచి ఇప్పటివరకు రూ.51 వేల నగదుతోపాటు.. 2 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

వీళ్లు దొంగిలించిన బంగారాన్ని కొనుగోలు చేసిన వ్యాపారితో పాటు నిందితులను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం పోలీస్ టీమ్‌లు గాలింపు ఆపరేషన్ కొనసాగిస్తున్నాయని తెలిపారు. ఈ దోపిడీ కేసులో ప్రధాన నిందితుడు సుబోధ్‌సింగ్ కాగా.. అత్యాధునిక టెక్నాలజీతో ఈ ముఠా అనేక దొంగతనాలకు పాల్పడుతోందని పేర్కొన్నారు. ఈ చోరీ చేయడానికి ముందు 2 నెలల క్రితమే 4 ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించారని.. అన్నింటి తర్వాత చివరికి కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లర్స్‌లో దోపిడీ చేశారని వెల్లడించారు. బిహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లో సుబోధ్ సింగ్ ముఠా గతంలో చోరీలకు పాల్పడిందని.. కానీ మన రాష్ట్రంలో ఇలాంటి దోపిడీలు తెలిపారు.

## బండి భగీరథ్ కనిపిస్తే చెప్పండి.. కరీంనగర్‌లో వాల్‌పోస్టర్ల కలకలం




**కరీంనగర్ :** కరీంనగర్‌లో వాల్‌పోస్టర్లు కలకలం రేపాయి. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్ కనబ డటంలేదని కరీంనగర్ వ్యాప్తంగా పోస్టర్లు వెలసిపోవడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోక్స్ కేసులో విచారణ ఎదుర్కోవాల్సిన బండి భగీరథ్ కనిపించడం లేదని ఎవరికైనా కనిపిస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరుతూ జిల్లా కేంద్రంలో పలు ప్రాంతాల్లో భారీగా పోస్టర్లు వెలిశాయి. కరీంనగర్ బస్టాండ్, తెలంగాణ చౌక్ , పార్కు వద్ద ఎస్ఆర్ఆర్ కాలేజ్ గేట్ ముందు ఇతర ప్రాంతాల్లో భగీరథ్ కనబడుట లేదని వెలిసిన పోస్టర్లు సృష్టిస్తోంది.

## ప్రధాని సందేశం.. కాన్వాయ్ తగ్గించుకోవాలని తెలంగాణ గవర్నర్ నిర్ణయం



**హైదరాబాద్, మే 14:** పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఇంధన పొదుపు చర్యలు పాటించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపును తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ఆచరిస్తున్నారు. తన కాన్వాయ్‌ను తగ్గించుకోవాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దేశ ప్రధాని సందేశానికి తాము మద్దతు ఇస్తున్నామని గవర్నర్ వెల్లడించారు. వాహనాలను తగ్గించే ప్రధాని కార్యక్రమాన్ని తాము అమలు చేస్తున్నట్లు చెప్పారు. లోక్ భవన్‌లో ఇప్పటికే సగం వాహనాలను తగ్గించామని అన్నారు. వాహనాలను తగ్గించడం వల్ల ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు.. ప్రధాని సందేశాన్ని అమలు చేయాలని గవర్నర్ కోరారు. తెలంగాణ ప్రజలు కూడా ప్రధాని విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కాలేజీలలో ప్రధాని మోదీ సందేశాన్ని లైన్ ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నట్లు గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల పేర్కొన్నారు.

# వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలం: మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, మే 14 :** వరి, మొక్కజొన్న, జొన్న కొనుగోళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని బీజేపీ శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. పంటల కొనుగోళ్లు చేయకపోవడంతో ప్రతిరోజూ రైతులు ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు కనీసం 40శాతం కూడా పంటల కొనుగోళ్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఈరోజు (గురువారం) నిర్మల్ జిల్లాలో రైతు ధర్నాలో మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు..పంట కొనుగోళ్లలో జాప్యంతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అకాల వర్షాలతో రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్న మాటలకు.. వాస్తవ పరిస్థితికి పొంతన లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నీసంచులను కూడా సరఫరా చేయలేని



దీనావస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని పూర్తి మద్దతు ధరతో ప్రభుత్వం కొన ుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ, తరుగు పేరిట రైతులను దగా చేస్తున్న వారిపై చర్యలు తీసుకో వాలని మహేశ్వర్ రెడ్డి కోరారు.

## 'బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఓ జోకర్.. పరువునష్టం కేసు వేస్తా'.. మంత్రి టీజీ భరత్ వార్నింగ్



**అమరావతి:** వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిపై మంత్రి టీజీ భరత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఒక జోకర్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనపైనే నిందలు వేసిన విమర్శల విషయంలో బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. కచ్చితంగా పరువు నష్టం కేసు వేస్తా అంటూ హెచ్చరికలు చేశారు. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి టికెట్ ఇవ్వకుండా ఆ పార్టీ.. అతడ్ని వాడుకుంటోందని ఎద్దేవా చేశారు. దమ్ముంటే వచ్చే ఎన్నికల్లో టికెట్ తెచ్చుకో అంటూ మంత్రి టీజీ భరత్ సవాల్ విసిరారు.
వైసీపీ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిపై.. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్రంగా మండిపడ్డారు. ఆయన ఒక జోకర్ అంటూ ఎద్దేవా చేశారు. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మాటలు చెప్పడానికి మాత్రమే పనికి వస్తాడని.. ఎన్నికల్లో పోటీ చేయడానికి పనికి రాడని విమర్శించారు. 2014లో రాజకీయాల్లోకి వచ్చిన బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి.. 2014, 2019, 2024 ఎన్నికల్లో ఎక్కడా టికెట్ తెచ్చుకోలేదని పేర్కొన్నారు. దమ్ముంటే.. 2029 ఎన్నికల్లో అయినా ఎక్కడి నుంచైనా వైసీపీ నుంచి టికెట్ దక్కించుకోవాలని ఛాలెంజ్ విసిరారు. కర్నూలులో అయినా టికెట్ తెచ్చుకోవాలని హితవు పలికారు. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఒక జోకర్ కాబట్టే.. వైసీపీ అతనికి టికెట్ ఇవ్వడం లేదని పేర్కొన్నారు.
తమ కుటుంబం 1999 నుంచి రాజకీయాల్లో ఉందని.. కానీ ఎన్నడూ తమపై అవినీతి ఆరోపణలు గానీ, నిందలు గానీ రాలేదని మంత్రి టీజీ భరత్ గుర్తు చేశారు. తాను, తన తండ్రి, తమ కుటుంబంపై ప్రతిపక్షాలు కూడా అవినీతి ఆరోపణలు చేయలేదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని విషయాలపై మాట్లాడతారనే.. వైసీపీ పార్టీ అతడ్ని ఒక జోకర్ లాగా వాడుకుంటోందని పేర్కొన్నారు. కానీ కర్నూల్‌లో తనపైనే నిందలు వేస్తే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. తమపై అవినీతి ఆరోపణలు చేయడం అంటే అది ఒక జోక్ అని మంత్రి భరత్ అభివర్ణించారు. తనపై వేసిన నిందల పట్ల ఊరుకునేది లేదని.. తాను క్రిమినల్ పరువు నష్టం కేసు వేస్తానని మంత్రి టీజీ భరత్ తేల్చి చెప్పారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడితే సహించేది లేదని స్పష్టం చేశారు. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి చాలా చిన్న వయసులోనే జైలుకు వెళ్లి వచ్చాడని, హత్య కేసులో ఉన్నాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి విషయంలో కూడా అనవసరంగా సమస్యలు సృష్టించారని ఆరోపించారు. ఇన్నాళ్లు నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎవరూ పట్టించుకోలేదని.. కానీ తాను మాత్రం ఈసారి వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు.
తాము పనిపై దృష్టి పెట్టామని.. రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రయత్నంలో ఉన్నామని మంత్రి టీజీ భరత్ వెల్లడించారు. కర్నూలుకు, మరీ ముఖ్యంగా ఓర్వకల్లుకు కంపెనీలను తీసుకువచ్చేందుకు తాము ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. రిలయన్స్ సంస్థను తీసుకు వచ్చేందుకు చాలా ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. రూ.3600 కోట్ల పెట్టుబడులను ఓర్వకల్లుకు తీసుకువచ్చినట్లు మంత్రి టీజీ భరత్ తెలిపారు.ఇక ఇటీవల కర్నూలులో నిర్వహించిన ధర్మాలో గుప్పించారు.

## కొడాలి నాని ఈజ్ బ్యాక్.. ఒక్క ఫోటోతో రూమర్స్‌కు చెక్



**అమరావతి:** ఏపీ మాజీ మంత్రి కొడాలి నాని చాలా రోజుల తర్వాత కనిపించారు. ఇటీవల బీజేపీ ఎమ్మెల్యేతో కలిసి తిరుమల శ్రీవారిని, విజయవా దుర్గమ్మను దర్శించుకోవడం హాట్‌టాపిక్ అయ్యింది. ఆయన బీజేపీలోకి వెళతారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో కొడాలి నాని వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ ఫోటోలను నాని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్‌సీపీకి చెందిన కొందరు నేతల సైలెంట్ అయ్యారు. కొన్ని సందర్భాలు మినహా ఎక్కడా పెద్దగా కనిపించలేదు.. వారిలో మాజీ మంత్రి కొడాలి నాని కూడా ఒకరు. ఎన్నికల ఫలితాల తర్వాత కొడాలి నాని పెద్దగా యాక్టివ్‌గా లేరు.. ఆయన ఆరోగ్య సమస్యలతో బాధపడ్డారు. ముంబై వెళ్లి ట్రీట్మెంట్ తీసుకుని కోలుకున్నారు.. ఆ తర్వాత కూడా ఏపీకి, సొంత నియోజకవర్గం గుడివాడకు రాకపోకలు కాస్త తగ్గించారనే టాక్ ఉంది. మార్చి నెలలో మాత్రం గుడివాడ నియోజకవర్గంలో పర్యటించారు.. అదే నెలలో బీజేపీ ఎమట?్మల్యేతో కలిసి తిరుమల శ్రీవారిని,

## ఏపీలో ప్రభుత్వ టీచర్ల ప్రమోషన్లకు కొత్త రూల్.. పాఠశాల విద్యాశాఖ కీలక ఆదేశాలు



**అమరావతి:** ఏపీలో ప్రభుత్వ టీచర్ల ప్రమోషన్లకు సంబ ంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. టీచర్ల పదోన్నతులకు ఇకపై టెట్ తప్పనిసరి చేస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాలతో ఏపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉపాధ్యయులకు ప్రమోషన్ల సమయంలో ఎన్‌సీటీఈ నిబంధనలు పాటించాలి. కొత్తగా సీనియారిటీ జాబితాలో టెట్ కాలమ్‌ను కూడా ప్రభుత్వం చేర్చనుంది.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్ర పదేశ్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుల ప్రమోషన్లకు సంబం ధించి కొత్త రూల్ వచ్చేసింది. ఇకపై టీచర్లకు పదోన్నతుల్లో టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) తప్పనిసరి చేసింది. స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయులు గ్రేడ్-2 ప్రమోషన్లకు టెట్ తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని పాఠశాలవిద్యాశాఖ ఆదేశాలిచ్చింది. ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు బోధించే టీచర్లు ఉద్యోగంలో ఏ రోజు చేరినా ప్రమోషన్ సమయంలో మాత్రం ఎన్‌సీటీఈ నిబంధనలు పాటించాల్సిందే. ఏపీలో సర్వీసులో ఉన్న ఉపాధ్యాయుల కోసం టెట్‌కు సంబంధించిన మార్గదర్శకాలను సుప్రీం కోర్టు ఆదేశాలతో గతేడాది అక్టోబర్‌లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. కొత్తగా టెట్ కాలమ్‌ను సర్వీసులో ఉన్న స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీల సీనియారిటీ జాబితాలో చేరుస్తారు.
సీనియారిటీ జాబితాలో టెట్ మార్కులు, ఏపీటెట్, సీటెట్‌లో అర్హత సాధించారా? లేదా? ఏపీటెట్‌లో ఏ పేపర్‌లో అర్హత సాధించారు? పేపర్-2లో అర్హత సాధించి ఉంటే సబ్జెక్టు, మాధ్యమం వివరాలను చేరుస్తారు. సర్వీస్‌లో ఉన్న టీచర్లకు గతేడాది టెట్ రాసే అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే.

## ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు.. వారానికి ఒక రోజు నో వెహికల్ డే



**అమరావతి:** ఇటీవల హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పొదుపు మంత్రం పాటించాలని, ఇంధన వినియోగం తగ్గించాలని సూచించారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీంతో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే వారానికి ఒక రోజు నో వెహికల్ డేను పాటించాలనే తీర్మానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, దీనిపై ముందుగా ప్రజలకు వివరించాలని పవన్ కళ్యాణ్ సూచించారు .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇంధన పొదుపు చర్యలపై క్యాబినెట్‌లో కీలక చర్చ జరిగింది. ఈ క్రమంలోనే వారికి ఒక రోజు నో వెహికల్ డేను పాటించాలని నిర్ణయించారు. వాహనాలు కాకుండా ప్రత్యామ్నాయ రవాణాపై ద లని నిర్ణయం తీసుకున్నారు. 'నాదేశం – నా బాధ్యత' పేరుతో పొదుపుపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని క్యాబినెట్ తీర్మానించింది. ఇకపై కొన్నాళ్ల పాటు మంత్రుల విదేశీ పర్యటనలు కూడా రద్దు చేశారు. మంత్రులు ప్రజా రవాణాలో కానీ, ఈవీ వెహికల్, సైకిల్‌ను వినియోగించాలని నిర్ణయించింది. జిల్లాల పర్యటనలలోనూ కాస్ట్ కటింగ్ పాటించాలని, మెజారిటీ మీటింగులను వర్చువల్‌గా నిర్వహించాలని, ప్రెజెన్స్ అవసరం లేని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం అమలు చేయాలని తీర్మానం చేశారు. అలాగే, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీల ఉష్ణోగ్రత 24 నుంచి 27 మధ్య నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఖర్చులు తగ్గించాలని, సోలార్ ఎనర్జీనే ఎక్కువ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ నిర్ణయించింది. మంత్రుల నుంచి అధికారుల వరకు వాహనాల సంఖ్యను, వినియోగాన్ని తగ్గించాలని క్యాబినెట్ నిర్ణయించింది. క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు మాత్రమే తమ కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని.. ఇతర ప్రత్యామ్నాయాలు చూడాలని సూచించారు. ప్రభుత్వ శాఖలన్నీ పొదుపు చర్యలపై దృష్టిసారించాలన్నారు. సోలార్ ఎనర్జీని పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని చంద్రబాబు చెప్పారు. దేశం మనకెంతో ఇచ్చిందని.. దానికి తిరిగి ఇచ్చే సమయం వచ్చిందని అన్నారు. ప్రజలు బంగారం కొనుగోళ్లు తగ్గించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అయితే, పొదుపు చర్యలని ఒకేసారి చెబితే ప్రజలు ఇబ్బంది పడతారన్న ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించగా.. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారు. రెండు రోజుల ప్రజలకు అన్ని పొదుపు చర్యలు వివరిద్దామని చంద్రబాబు చెబితే.. అలానే చేద్దామని మిగతా మంత్రులు అన్నారు. అల్లగే, ఈ క్యాబినెట్‌లో పలు ప్రాజెక్ట్‌లకు సంబంధించిన నిర్ణయాలు తీసుకున్నారు. కర్నూలు విమానాశ్రయం పీపీపీ విధానంలో అభివృద్ధిపై చర్చించారు. వివిధ కంపెనీలకు ఆమోదం తెలిపారు.

## తమిళనాడు సీఎం విజయ్‌కు వైఎస్ జగన్ ఫోన్.. పాలనకు సంబంధించి, ఏం మాట్లాడారంటే



**అమరావతి:** ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కి కాల్ చేశా రు. ఈ సందర్భంగా విజయ్‌కి శుభాకా ంక్షలు తెలిపారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ విజయం సాధించి.. విజయ్ ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విజయ్ ముఖ్యమంత్రిగా తమిళనాడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమర్థవంతమైన, పారదర్శకమైన ప్రజా పాలన అందించాలని ఆకాంక్షించారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్ చేశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. తమిళనాడు ప్రజల ఆకాంక్షలకు తగిన విధంగా సమర్థవంతమైన, పారదర్శకమైన పాలన అందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధితో పాటుగా ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు ప్రజలు టీవీకేతో పాటుగా (మీ) విజయ్ నాయకత్వంపై ఎంతో విశ్వాసం ఉంచారని.. దాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల ఆశయాలను, ఆకాంక్షల్ని నెరవేర్చాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పాలన దిశగా ముందుకు సాగాలన్నారు. విజయ్ నాయకత్వంలో తమిళనాడు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మే 4న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సమయంలో కూడా వైఎస్ జగన్ విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల్లో సింగిల్ అభినందించారు.

## తిరుమల శ్రీవారికి రిలయన్స్ ఈడీ ప్రసాద్ భారీ విరాళం.. జనవరిలో కూడా పెద్ద మొత్తంలో



**తిరుమల:** తిరుమల శ్రీవారికి రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ భారీ విరాళాన్ని అందజేశారు. టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1.51 కోట్లు విరాళంగా ఇచ్చారు. దాత విరాళానికి సంబంధించిన డీడీని ఆలయ పేష్కార్ రావ ుకృష్ణకు అందజేశారు. రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ ఈ ఏడాది జనవరి నెలలో కూడా టీటీడీకి భారీగా విరాళం అందించారు. తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తులు కానుకలు, విరాళాలు అందేజ ేస్తుం టారు. తిరుమల శ్రీవారికి ప్రతిరోజూ రూ .కోట్లలో ఆదాయం సమకూరుతుంది. వీటికి తోడు తిరుమల వేంకటేశ్వరస్వామి పేరుతో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ట్రస్టులకు భక్తుల నుంచి భారీగా విరాళాలు అంద ుతున్నాయి. ఇటీవల కాలంలో శ్రీవారిపై భక్తితో చాలామంది భారీ విరాళాలను అందజేస్తున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ట్రస్టులకు ఇస్తున్న విరాళాలతో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిం ుస్తున్నారు. తాజాగా తిరుమల శ్రీవారికి మరో భారీ విరాళం అందింది. తిరుమల శ్రీవారికి రిలయన్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ భారీ విరాళం ఇచ్చారు. టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1.51 కోట్లు విరాళంగా అంజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ పేష్కార్ రామకృష్ణకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను టీటీడీ తరఫున అభినందించారు. పీఎంఎస్ ప్రసాద్ జనవరి నెలలో కూడా పలు ట్రస్ట్‌లకు రూ.3 కోట్లు విరాళాన్ని అందించారు. టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ ద్వారా ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతూ, ఖరీదైన వైద్య చికిత్సలను భరించలేని నిరుపేద రోగులకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ విరాళాలతో ఎంతోమంది పేదలకు వైద్యం అందించారు.. గుండె మార్పిడి చికిత్సలు కూడా చేశారు. జులై 31లోపు ఆస్పత్రి పనులు పూర్తి చేయాలితిరుపతిలో నిర్మాణంలో ఉన్న శ్రీపద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు ముగింపు దశకు వచ్చాయి. టీటీడీ జేఈవో (వైద్యం ఓ విద్య) డా ఏ శరత్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర ఆదేశాల మేరకు ఈ ఏడాది జూలై 31వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు.

## ఏపీలో మరో రెండు నగరాలు గ్రేటర్ సిటీగా మార్పు.. 138 పంచాయతీలు విలీనం, బిగ్ అప్డేట్



**అమరావతి:** ఏపీలో రెండు నగరాలు గ్రేటర్ సిటీలుగా మారనున్నాయి. విజయవాడ, తిరుపతిలకు గ్రేటర్ హోదా రానుంది. ఈ రెండు నగరాల్లో 138 పంచాయతీల విలీన ప్రతిపాదనల్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. గ్రేటర్ విశాఖపట్నంలో మరో 63 పంచాయతీలను చేర్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఈమేరకు గ్రామాల విలీనానికి సంబంధించి అంశంపై ఫోకస్ పెట్టారు. త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నారు.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో రెండు నగరాలను 'గ్రేటర్' హోదాకు మార్చబోతోంది. విజయవాడ, తిరుపతి నగరాల గ్రేటర్ ప్రతిపాదనలకు సంబంధించి మరో అప్డేట్ వచ్చింది. ఏపీ ప్రభుత్వం రెండు నగరాల విస్తీర్ణం పెంచేందుకు.. 10 మండలాల్లోని 138 గ్రామ పంచాయతీలను విలీనం చేసే అంశాన్ని పరిశీలిస్తోంది. గ్రేటర్ విశాఖపట్నం పరిధిలోకి మరో 64 పంచాయతీలను విలీనం చేసే ప్రతిపాదనల్ని పరిశీలిస్తున్నారు. రాష్ట్రంలో జనగణన పూర్తయ్యేలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నారు. వాస్తవానికి గ్రేటర్ నగరాల ప్రతిపాదనలపై ఇప్పటికే నిర్ణయం తీసుకోవాల్సింది కానీ జనగణన కారణంగా పక్కన పెట్టారు. విజయవాడ గ్రేటర్ సిటీ ప్రతిపాదనలో భాగంగా ఆ్న మండలాల్లో ఉన్న 75 పంచాయతీలను కార్పొరేషన్‌లో విలీనం చేయాలని 2014-2019 మధ్య ప్రతిపాదనలు వచ్చాయి. కానీ గత ఐదేళ్లు ఈ ప్రతిపాదనల్ని పక్కన పెట్టారు. కూటమి ప్రభుత్వం తాజాగా ఈ ప్రతిపాదనల్ని మళ్లీ తెరపైకి తీసుకొచ్చింది. విజయవాడ గ్రేటర్ కార్పొరేషన్ ఏర్పాటైతే కేంద్రం నుంచి నిధులు కూడా వస్తాయి.. అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుంది.. అందుకే ఈ ప్రక్రియన వేగవంతం చేయనున్నారు. విజయవాడలోకి ఇప్పటికే చుట్టుపక్కల ఉన్న ఎన్నో గ్రామాలు, పట్టణాలు కలిసిపోయాయి.. కానీ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల హోదాలోనే ఉన్నాయి. అందుకే అభివృద్ధికి అవకాశం లేకుండా పోయింది. అందుకే విలీన ప్రక్రియను పూర్తిచేసి విజయవాడను గ్రేటర్ కార్పొరేషన్‌గా మార్చాలని భావిస్తున్నారు. తిరుపతిని గ్రేటర్ కార్పొరేషన్‌గా ఏర్పాటు, గ్రామాల విలీనానికి సంబంధించి గతేడాది తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు. తిరుపతి రూరల్, రేణిగుంట, చంద్రగిరి మండలాల్లోని 64 గ్రామాలను గ్రేటర్ తిరుపతిలోకి విలీనం చేయాలని ప్రతిపాదించారు. ఇప్పటికే మంగళం, అవిలాలలు తిరుపతి నగరంలో కలిసిపోయాయి.. అవి పంచాయతీలుగా ఉండటంతో అభివృద్ధి పనులు నిలిపోయాయి. ప్రతిపాదించిన గ్రామాలతో పాటుగా నగరంలో కలిసిన ప్రాంతాలతో గ్రేటర్ తిరుపతి నగరపాలక సంస్థను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. విలీన ప్రక్రియపై త్వరలోనే క్లారిటీ వస్తుంది అంటున్నారు.
గ్రేటర్ విశాఖపట్నంలోకి 64 గ్రామాలను విలీనం చేయాలని ప్రతిపాదించారు. ఈ గ్రామాలు ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి మండలాల్లో ఉన్నాయి. తాజాగా ప్రతిపాదించిన గ్రామాల్లో 60శాతం నగరంలో కలిసిపోయాయి. అందుకే ఈ పంచాయతీలను గ్రేటర్ పరిధిలోకి తీసుకుంటే మరింత అభివృద్ధి చెందుతాయని భావిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా గ్రామాల విలీనం చాలా ముఖ్యమని చెబుతున్నారు. గతంలో అనకాపల్లి, భీమిలి, గాజువాక మున్సిపాలిటీలు గ్రేటర్ విశాఖపట్నంలో విలీనమైన తర్వాతే అభివృద్ధి చెందాయని చెబుతున్నారు. మొత్తం మీద విజయవాడ, తిరుపతి గ్రేటర్ సిటీలుగా మారబోతున్నాయి.. విటు గ్రేటర్ విశాఖపట్నంలో విలీనంకానున్నాయి.

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్.. వారికి మాత్రమేనా సీఎం చంద్రబాబు కీలక ప్రకటన



**అమరావతి:** ప్రధాని మోదీ పిలుపుతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పొదుపు బాటపట్టారు. కాన్వా యేలో వాహనాల కుదింపుతో పాటుగా వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని పాటించాలని చంద్ర బాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ విధానంపై ఆలోచన చేస్తున్నామని చెప్పారు.. మార్గదర్శకాలు రూపొందించే అవకాశం ఉంది అంటున్నారు. ఏపీ కేబినెట్ సమావేశంలో చర్చించి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందం టున్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పొదుపు మంత్రం పాటించాల్సిందే అంటున్నారు. పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం తప్పదని.. ప్రజలు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బంగారం కొనుగోలు, ఇంధనం పొదుపు, వర్క్ ఫ్రం హోమ్ విధానం సహా కొన్ని సూచనలు చేశారు. ప్రధాని మోదీ వ్యాఖ్యల తర్వాత దేశవ్యాప్తంగా మళ్లీ వర్క్ ఫ్రం హోమ్ అంశం తెరపైకి వచ్చింది. కరోనా సమయంలో వినిపించిన ఈ వర్క్ ఫ్రం హోమ్ విధానం.. మళ్లీ పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా వినాల్సి వచ్చింది. ప్రధాని మోదీ సూచనల తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా వర్క్ ఫ్రం అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఈ వర్క్ ఫ్రం హోమ్ విధానాన్ని ప్రభుత్వ రంగంలోనూ అమలు చేస్తామన్నారు. త్వరలోనే ప్రపంచం మొత్తం ఇంట్లో కూర్చొని పనిచేసే పరిస్థితి రాబోతోందన్నారు. స్థానికంగా ఉన్న ప్రతి అవకాశాన్నీ అందిపుచ్చుకునేలా ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు పరోక్షంగా ఇంధన సంక్షోభం నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్, హైబ్రిడ్ విధానం అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. అలాగే టెలీ, వీడియో కాన్ఫరెన్స్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలంటున్నారు. దీంతో ఏపీలో వర్క్ ఫ్రం హోమ్ అంశం తెరపైకి వచ్చింది. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్‌ను అమలు చేసే ప్రతిపాదనల్ని పరిశీలిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. త్వరలోనే మార్గదర్శకాలను రూపొందించే అవకాశం ఉందంటున్నారు. ఇంటి నుంచి పనిచేసేందుకు వీలున్న ఉద్యోగులు, కచ్చితంగా ప్రభుత్వ కార్యాలయాలకు రావాల్సిన వారిని విభజించే అవకాశం ఉందంటున్నారు. వీలున్న ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్‌తో పాటుగా హైబ్రిడ్ విధానంలో ఒకరోజు ఇంట్లో, మరో రోజు ఆఫీసుకు వచ్చి పనిచేసే అంశాలను కూడా పరిశీలిస్తున్నారని తెలుస్తోంది. ఇవాళ జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించి.. త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటారనే చర్చ జరుగుతోంది. ప్రధాని మోదీ పిలుపుతో చంద్రబాబు తీసుకున్నారు.

# ఢిల్లీ సర్కారు పొదుపు చర్యలు..ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో యుద్ధం ప్రపంచంపై ప్రభావం చూపుతోంది. అంతర్జాతీయ చమురు రవాణాకు అత్యంత కీలకం గల్ఫ్ దేశాలు. ఆ దేశాల నుంచి వచ్చే ఆయిల్‌పైనే భారత్, చైనా సహా ప్రపంచ దేశాలు ఆధారపడ్డాయి. హర్మూజ్ జల సంధిని ఇరాన్ నియంత్రించడం తో ఆయిల్ సరఫరా నిలిచిపోయింది. దీంతో క్రూడాయిల్ ధరలు భారీగా పెరిగాయి. సర ఫరా కూడా నిలిచిపోవడంతో భారత్ పొదుపు చర్యలకు ఉపక్రమించింది. ప్రధాని మోదీ పిలుపుతో వివిధ రాష్ట్రాలు చర్యలు తీసుకుంటున్నాయి.ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న అనిశ్చితి నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు పలు రాష్ట్రాలు ఇంధన పొదుపు చర్యలకు ఉపక్రమించాయి. తాజాగా, ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ కార్యాలయాలకు రెండు రోజుల పాటు ఇంటి నుంచి పని చేయాలని, వాహాల వినియోగాన్ని కనిష్ట స్థాయికి తగ్గించాలని ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రకటించారు. ఈ నిర్ణయాలు శుక్రవారం నుంచి అమల్లోకి వస్తాయి. ముఖ్యమంత్రి తన అధికారిక కాన్వాయ్‌ను కూడా దాదాపు 60 శాతం తగ్గించి, కేవలం నాలుగు వాహనాలకు పరిమితం చేశారు. ఈ కాన్వాయ్‌లో ఇప్పుడు కేవలం నాలుగు వాహనాలు మాత్రమే ఉండగా... వాటిలో రెండు ఎలక్ట్రిక్ వాహనాలు.ఇంధన పొదుపు, సమర్థవంతమైన పాలనను ప్రోత్సహించేందుకు బీజేపీ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం "మేరా భారత్ మేరా యోగ్దాన్" (నా దేశం, నా సహకారం) అనే నినాదాన్ని ఎత్తుకుంది. ప్రతి సోమవారం మెట్రోడేగా పరిగణిస్తామని, మంత్రులు, అధికారులు, ఉద్యోగులందరూ మెట్రోలో ప్రయాణిస్తారని ప్రభుత్వం తెలిపింది. వారంలో ఒక రోజు నో వెహికల్ డే పాటించాలని ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేసింది. రాబోయే ఆరు నెలల పాటు పెట్రోల్, డీజిల్ లేదా ఎలక్ట్రిక్ వాహనాల కొత్త కొనుగోళ్లు ఉండవని పేర్కొంది. ఉద్యోగుల రవాణా భత్యాన్ని 10 శాతం పెంచుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది.విదేశీ ప్రయాణాలపై కూడా నిషేధం విధించింది. రాబోయే ఏడాది పాటు ఢిల్లీ ప్రభుత్వానికి చెందిన ఏ మంత్రి గానీ, అధికారి గానీ అధికారిక విదేశీ పర్యటన చేపట్టరని ప్రభుత్వం తెలిపింది. మూడు నెలల పాటు భారీ కార్యక్రమాలను రద్దుచేసినట్టు పేర్కొంది. దీంతో పాటు పొదుపు చర్యలపై అవగాహన కల్పించేందుకు 90 రోజుల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. పొదుపును ప్రోత్సహించి, దేశ నిర్మాణానికి తోడ్పడతామని పౌరులతో ప్రతిజ్ఞ చేయిస్తామని ప్రభుత్వం తెలిపింది. విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీలను 24 నుంచి 26 డిగ్రీల మధ్య ఉపయోగించాలని నిర్ణయించారు. అనవసరమైన విద్యుత్ వృధాను నివారించేందుకు ప్రభుత్వ చేయనున్నారు.

# గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ జన్మదిన వేడుకలు.. మిలియన్ల మందితో 'ప్రపంచ శాంతి కోసం గురుదేవ్‌తో ప్రపంచ ధ్యానం'



**న్యూఢిల్లీ:** సేవ, నిశ్చలత, మానవత్వానికి అంకితమైన ప్రపంచవ్యాప్త వేడుకలో గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ 70వ జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. 14 దేశాల నుంచి లక్షకు పైగా భక్తులు ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ అంతర్జాతీయ కేంద్రానికి చేరుకోగా.. 'ప్రపంచ శాంతి కోసం గురుదేవ్‌తో ప్రపంచ ధ్యానం' కార్యక్రమంలో మిలియన్ల మంది ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. అలాగే, ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నెల రోజుల నుంచి వేడుకలు జరుగుతున్నాయి.

చూపు వెళ్లినంత దూరం వరకు ఆనందం, సంగీతం, కృతజ్ఞత, భక్తి, ఐక్యత భావాలతో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ అంతర్జాతీయ కేంద్రం కళకళలాడింది. గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ 70వ జన్మదినాన్ని పురస్కరించుకుని భారత్‌తో పాటు మరో 13 దేశాల నుంచి లక్షకు పైగా మంది ఒకచోట చేరారు. ఈ మహాసభలో అత్యంత శక్తివంతమైన క్షణాల్లో ఒకటిగా "ప్రపంచ శాంతి కోసం గురుదేవ్‌తో ప్రపంచ ధ్యానం' కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది పాల్గొన్నారు. ఈ ధ్యానం సరిహద్దులను, కాల మండలాలను దాటి సాగింది. ప్రపంచంలోని వివిధ ఖండాల నుంచి ప్రజలు తమ ఇళ్లలో, కమ్యూనిటీ కేంద్రాల్లో, ప్రజా ప్రదేశాల్లో నుంచి ఆన్‌లైన్ ద్వారా కలిశారు.వివిధ వృత్తులు, సంస్కృతులు, మతాలు, సమాజాలకు చెందిన ప్రజలు ఒకచోట చేరి, జీవితం ఒక వేడుక కావాలని, మానవ విలువలు, కరుణ, అంతరంగ శాంతిపై ఆధారపడిన సమాజాన్ని నిర్మించాలనే గురుదేవ్ దృష్టిని ప్రతిబింబించే అరుదైన వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర కార్మిక ఉపాధి శాఖ సహాయ మంత్రి శ్రీమతి శోభా కరంద్లాజే, ఆంగ్లికన్ కమ్యూనల్ చర్చెస్ ఆఫ్ ఇండియా సెఫీ డయోసిస్ ఆర్చ్‌బిషప్ బిషప్ డాక్టర్ మార్విన్ మాథ్యూ, ప్రముఖ తెలుగు సినీ నటుడు డాక్టర్ మోహన్ బాబు సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.సాయంత్రం ధ్యానం, భక్తి సంగీతం, సాంస్కృతిక ప్రదర్శనలు, సామూహిక ఆత్మపరిశీలన క్షణాలతో కొనసాగి, ఉత్సాహభరితమైనప్పటికీ ఎంతో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. వేడుకలలో భాగంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫ్రీ స్కూల్స్‌కు చెందిన 150 మంది పిల్లలు హృదయాన్ని హత్తుకునే ప్రదర్శన ఇచ్చి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.వేడుకల సందర్భంగా మరో ప్రతీకాత్మక ఘట్టంగ , గురుదేవ్ పంచవటి వనాలకు (వటవృక్షం, రావి, వేప, మామిడి, ఔదుంభర వృక్షాలకు) నీరు పోసి పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటం, ప్రకృతిని సంరక్షించడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఈ పంచవటి వనాలు సూక్ష్మ పర్యావరణ వ్యవస్థలుగా పరిగణించబడుతూ, గాలి నాణ్యతను మెరుగుపరచడం, జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం, ప్రశాంతమైన సామాజిక వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడతాయి.గత నాలుగు దశాబ్దాల కంటే ఎక్కువ కాలంగా, గురుదేవ్ దృష్టి మానసిక ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, నదుల పునరుజ్జీవనం, సహజ వ్యవసాయం, విపత్తు సహాయం, ట్రామా కేర్ వంటి అనేక రంగాల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ప్రేరణనిచ్చి, ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేసింది.ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నెలరోజుల పాటు జరుగుతున్న వేడుకలలో భాగంగా, అంతర్జాతీయ కేంద్రాన్ని సందర్శించిన అనేక ప్రముఖులు కూడా గురుదేవ్ మానవత్వానికి, అంతరంగ పంచుకున్నారు.

# 'హిందువులకు కాదు.. హిందూత్వకు వ్యతిరేకం'.. సనాతన ధర్మంపై టీవీకే సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** డీఎంకే అధికారంలో ఉన్నప్పుడు ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మం గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయన డెంగీ, మలేరియాతో పోల్చారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న ఆయన ప్రజలను విభజించే సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని మరోసారి పిలుపునిచ్చారు. దీనిపై అధికార టీవీకే స్పందించింది. ఉదయనిధి వైఖరి ఏంటో చెప్పాలని డిమాండ్ చేసింది. అంతేకాదు, ఏ మతం, కులానికి వ్యతిరేకం కాదని, అలాగని ప్రోత్సహించమని ఆ పార్టీ స్పష్టం చేసింది. సనాతన ధర్మంపై ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలకు అధికార టీవీకే స్పందించింది. తమిళనాడు మంత్రి ఆదవ్ అర్జున మాట్లాడుతూ.. "టీవీకే కుల వ్యవస్థకు, అసమానతలకు వ్యతిరేకం, మూఢనమ్మకాలకు వ్యతిరేకం.. కానీ మేము ప్రతి మతాన్ని సమానంగా గౌరవిస్తాం.. మేము హిందువులకు వ్యతిరేకం కాదు.. కానీ, హిందుత్వకు వ్యతిరేకం" అని అన్నారు. అంతేకాదు, వ్యక్తిగతంగా నాకు దేవుడిపై నమ్మకం లేనప్పటికీ, ఒక మంత్రిగా, ఎమ్మెల్యేగా తాను అన్ని మతాలను, కులాలను గౌరవిస్తానని ఆయన తెలిపారు."మేము హిందువులు, క్రైస్తవులు, ముస్లింలను ఎల్లప్పుడూ సమానంగా చూస్తాం... మేము అన్ని విశ్వాసాలను గౌరవిస్తాం.. నాకు వ్యక్తిగతంగా దేవుడిపై నమ్మకం లేకపోయినా మంత్రిగా, ఎమ్మెల్యేగా అన్ని మతాలను నేను గౌరవించాలి, మా నాయకుడు (ముఖ్యమంత్రి విజయ్) కూడా గౌరవించాలి. అదే భారత రాజ్యాంగం. మేము ఎలాంటి ఆధిపత్యాన్ని నమ్మం.. మేము హిందువులకు వ్యతిరేకం కాదు; మేము హిందుత్వకు వ్యతిరేకం. హిందుత్వ అంటే ఒకరి మతాన్ని బలవంతంగా రుద్దడం.. 'సనాతన' అనే పదాన్ని తరచుగా తప్పుగా అర్థం చేసుకుంటారు" ఆయన అన్నారు."ఉత్తరాదిన సనాతన అంటే 'హిందూ', కానీ తమిళనాడులో ' సనాతన ధర్మం ' అంటే అసమానత. దీనిపైనే ఎప్పుడూ వివాదం జరుగుతుంది.. ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్ ఉద్దేశం కూడా అదే కావచ్చు" అని అన్నారు. అందుకు తన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని ప్రతిపక్ష నాయకుడు ఉదయనిధి స్టాలిన్‌ను మంత్రి అదవ అర్జున కోరారు. "మేము అసమానతకు వ్యతిరేకం, కానీ ఏ మతానికి వ్యతిరేకం కాదు" అని ఆయన పునరుద్ఘాటించారు.

ఇదిలా ఉండగా, నియోజకవర్గాల్లోని ముఖ్య సమస్యలను గుర్తించి, క్షేత్రస్థాయిలో వాటి పరిష్కారం కోసం అధికారులతో సమీక్షించాలని అందరు ఎమ్మెల్యేలకు తమ అధినేత సీఎం జోసెఫ్ విజయ్ సూచించారని మంత్రి అర్జున అన్నారు. "సాధారణంగా ఎన్నికైన ప్రతినిధులు ఎన్నికల తర్వాత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు వారిని సందర్శిస్తారు.. కానీ ఆయన ప్రాధాన్యత మాత్రం ప్రభుత్వ శాఖలతో సంప్రదింపుల ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను ముందుగా అర్థం చేసుకోవడమే. ఈ సమావేశంలో నీటి సరఫరా, పోలీస్, టాస్మాక్ (రాూహీూజ), ఇతర పౌర సంస్థలతో సహా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు" అని తెలిపారు.

# ఆయిల్ కొనుగోళ్లపై కేరళ ఆంక్షలు.. పెట్రోల్ రూ.5 వేలు, డీజిల్ 200 లీటర్లు లిమిట్



**న్యూఢిల్లీ:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమాసియాలో ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం.. యావత్తు ప్రపంచాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఇంధన సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో క్రూడాయిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాల చమురు, గ్యాస్‌పై ఎక్కువగా ఆధారపడే భారత్ వంటి దేశాలకు సరఫరా నిలిచిపోయింది. భారత్ వద్ద ప్రస్తుతం రెండు నెలలకు సరిపడా ముడి చమురు, సహజ వాయువు నిల్వలు ఉన్నాయని కేంద్రం చెబుతోంది. అయితే, కేరళ తాజాగా ఇంధన సరఫరాపై పరిమితి విధించింది.

పశ్చిమాసియా సంక్షోభం ప్రపంచ దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. దీంతో చాలా దేశాలు ఇంధన పొదుపును పాటిస్తున్నాయి. ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం పొదుపు మంత్రం పాటించాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో కేరళలో ఇంధన అమ్మకాలపై ఆంక్షలు విధించినట్లు సమాచారం. మీడియా నివేదికల ప్రకారం.. వినియోగదారులకు గరిష్టంగా 200 లీటర్ల డీజిల్, రూ.5000 పెట్రోల్ మాత్రమే అమ్మాలని పరిమితి విధించారు. రిటైల్ అవుట్‌లెట్లలో నిరంతర లభ్యతను నిర్ధారించడం, అధిక డిమాండ్ ఉన్న సమయాల్లో అకస్మాత్తుగా నిల్వలు తగ్గిపోకుండా నివారించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆయిల్ కంపెనీలు దీర్ఘకాలిక సరఫరాకు బదులుగా, స్వల్పకాలిక డిమాండ్ ఆధారంగా బంకులకు ఇంధనాన్ని సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఫిల్లింగ్ స్టేషన్లకు కొన్ని రోజులకు సరిపడా నిల్వలు మాత్రమే అందుతున్నాయి. క్రెడిట్ ఆధారిత సరఫరా వ్యవస్థలను ఉపసంహరించుకోవడం, ముందస్తు చెల్లింపు నిబంధనలను ప్రవేశపెట్టడం వల్ల బంకు యజమానులపై ఆర్థిక భారం పెరిగింది.కేరళలో దాదాపు 2,500 పెట్రోల్ బంకులు ఉండగా.. ట్యాంకర్ల ద్వారా 12,000 నుంచి 24,000 లీటర్ల సరఫరా జరుగుతుంది. నగరాల్లో రోజుకు 10,000 లీటర్ల వరకు డీజిల్ విక్రయాలు జరుగుతుండగా.. చిన్న బంకుల్లో విక్రయాలు తక్కువగా ఉంటాయి. అధిక డిమాండ్ ఉన్న సమయాల్లో అకస్మాత్తుగా నిల్వలు తగ్గిపోకుండా నివారించడమే ఈ పరిమితుల లక్ష్యమని ఆపరేటర్లు తెలిపారు.

బంకులకు ఇంధన సరఫరాలో దేశవ్యాప్తంగా అధికారికంగా ఎలాంటి కొరత లేదని పంపిణీదారులు స్పష్టం చేశారు. అయితే, రవాణాలో జాప్యం వల్ల తాత్కాలిక అంతరాయాలు ఏర్పడవచ్చని వారు పేర్కొన్నారు. ఈ ఆంక్షలు నిరంతర లభ్యతను నిర్ధారించేందుకేనని కేరళ రాష్ట్ర పెట్రోలియం వ్యాపారుల సంఘం ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం భారత్ వద్ద సుమారు రెండు నెలలకు సరిపడా ముడి చమురు, సహజ వాయువు నిల్వలు, దాదాపు ఒకటిన్నర నెల ఎల్పీజీ సరఫరాతో సహా తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

# ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంలో ప్రజాస్వామ్యం ఎక్కడ సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** గతంలో ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి కూడా ఓ సభ్యుడిగా ఉండేవారు. కానీ, 2023లో చట్టాన్ని కేంద్రం సవరించింది. సీజే ఐను కమిటీని తొలిగించింది. దీంతో ప్రధాని, లోక్‌సభలో విపక్షనేత, ప్రధాని నామినేట్ చేసిన కేంద్ర క్యాబినెట్ మంత్రితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ ఎంపిక చేస్తోంది. దీనిపై తాజాగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ప్రక్రియలో సీజేఐ ఎందుకు ఉండకూడదని కేంద్రాన్ని నిలదీసింది.కేంద్ర ప్రభుత్వంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సీబీఐ డైరెక్టర్‌ను ఎంపిక చేసే కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా ఉన్నారని, అలాంటప్పుడు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే ప్యానెల్‌లో ఎందుకు లేరని, ఇందులో ప్రజాస్వామ్యం సంగతేంటి? అని గురువారం సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియకు సంబంధించిన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం పై విధంగా స్పందించింది. జస్టిస్ దీపాంకర్ దత్తా మాట్లాడుతూ.. "సీబీఐ డైరెక్టర్ ఎంపికలో చీఫ్ జస్టిస్ ఉంటారు. శాంతిభద్రతల నిర్వహణ లేదా చట్టబద్ధమైన పాలన కోసం ఆయన కమిటీలో ఉన్నారని మనం అనుకుందాం... మరి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, పారదర్శకమైన ఎన్నికలను నిర్వహించడానికి ఆయన అవసరం లేదా?' అని ప్రశ్నించారు.

"కచ్చితంగా సీజేఐ ఉండాలని మేము అనడం లేదు. కానీ ఎంపిక కమిటీలో ఒక స్వతంత్ర సభ్యుడు ఎందుకు ఉండకూడదు? అందులో మంత్రి ఎందుకు ఉండాలి? ప్రస్తుత విధానం ప్రకారం ప్రధాన మంత్రి ఒకరిని, ప్రతిపక్ష నేత మరొకరిని సూచిస్తారని అనుకుందాం. వారిద్దరి మధ్య భేదాభిప్రాయం వస్తే, మూడో సభ్యుడు (మంత్రి) ప్రతిపక్ష నాయకుడి వైపు నిలుస్తారా?" అని న్యాయమూర్తి నిలదీశారు. దీనికి అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సమాధానమిస్తూ.. తాను ఊహించదలచుకోలేదని అన్నారు."ఆచరణలో అలా ఉండకపోవచ్చు.. దాని గురించి నేను మళ్లీ ఊహించదలచుకోలేదు" అని అటార్నీ జనరల్ అన్నారు. జస్టిస్ దత్తా జోక్యం చేసుకుంటూ..'అలాగైతే, అన్నింటినీ నియంత్రించేది కార్యనిర్వాహక వర్గమే కదా' అని వ్యాఖ్యానించారు. ఇలాంటి నియామకాలపై నిర్ణయం వాస్తవానికి 2:1 మెజారిటీతో తీసుకోబడుతుందని, క్యాబినెట్ మంత్రి ప్రధాని వైఖరితో విభేదించే అవకాశం లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది."ప్రాథమికంగా మమ్మల్ని ఆందోళనకు గురిచేసే విషయం ఏమిటంటే, కార్యనిర్వాహక విభాగానికి వీటో ఎందుకు ఉంది? గత తీర్పులు ఉన్నప్పటికీ, పార్లమెంటుకు ఈ కేసుల ఉంది.

# దేశవ్యాప్తంగా మూడో దశ ఎస్ఐఆర్.. ఏపీ, తెలంగాణ సహా 16 రాష్ట్రాల్లో షెడ్యూల్ ఇదే




**న్యూఢిల్లీ:** గతేడాది బిహార్ ఎన్నికలకు ముందు దేశంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ మొదటి దశ.. తర్వాత పశ్చిమ్ బెంగాల్, తమిళనాడులో రెండో దశ ఎస్ఐఆర్‌ను ఈసీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మిగతా రాష్ట్రాల్లో మూడో దశ ఓటర్ల జాబితా సవరణకు ఈసీ షెడ్యూల్ వెల్లడించింది. ఈ దశలో ఏపీ, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు యూటీలలో దాదాపు 37 కోట్ల మంది ఓటర్లను కవర్ చేయనున్నారు.దేశవ్యాప్తంగా మూడో దశ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు కేంద్ర ఎన్నికల కమిషన్ గురువారం ఆదేశించింది. ఈ ప్రక్రియ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 30 నుంచి డిసెంబరు 23 వరకు కొనసాగుతుందని తెలిపింది. ఏపీలో జూన్ 15 నుంచి సెప్టెంబర్ 22 వరకు, తెలంగాణలో జూన్ 25 నుంచి అక్టోబర్ 1 వరకు ఎస్ఐఆర్ జరగనుంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కోసం ప్రత్యేకంగా బూత్ లెవల్ ఆఫీసర్ల నియామకం, శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. అనంతరం 2002 జాబితా ప్రకారం ఓటర్ల సవరణకు ఈసీ సిద్ధమైంది. అయితే, తమ ఓటును కోల్పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఓటర్‌దేనని ఈసీ స్పష్టం చేసింది.ఆంధ్రప్రదేశ్ జూన్ 5 నుంచి 14 వరకు సిబ్బందికి శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత జూన్ 15 నుంచి జులై 14 వరకు వారు ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించనున్నారు. అనంతరం జులై 21న ముసాయిదా జాబితా వెల్లడించారు. ఆగస్టు 20 వరకు అభ్యంతరాలను స్వీకరించి, మార్పులు చేర్పుల అనంతరం సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారు.ఇక, తెలంగాణలో జూన్ 15 నుంచి 24 వరకు శిక్షణ, జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటి సర్వే జరుగుతుంది. జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించి.. అదే రోజు నుంచి సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అక్టోబర్ 1న తుది జాబితా ప్రకటించనున్నారు.ప్రస్తుత జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని ఫేజ్-3 షెడ్యూల్ ఖరారు చేసింది. మూడో దశ భాగంగా 3.94 లక్షల మంది బూత్ లెవల్ అధికారులు 36. 73 కోట్ల మంది ఓటర్ల వద్దకు ఇంటింటికీ వెళ్లనున్నారు.

# 'నీట్'ను పూర్తిగా రద్దు చేయండి.. ఇంటర్ మార్కుల ఆధారంగానే మెడికల్ సీట్లివ్వండి': కేంద్రానికి సీఎం విజయ్ లేఖ



**తమిళనాడు:** మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్ష ప్రశ్నాపత్రం ముందే లీకైందనే విషయం వెలుగులోకి రావడంతో.. కేంద్రం ఈ పరీక్షను రద్దు చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే తాజాగా దీనిపై స్పందించిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్.. నీట్ పరీక్షను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. కేంద్రానికి నేరుగా ఆయన రాసిన లేఖలో.. 12వ తరగతి మార్కుల ఆధారంగానే మెడికల్ సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బాధ్యతలను కూడా రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని అన్నారు. ఆ పూర్తి వివరాలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రం లీకేజీ ఉదంతం, పరీక్ష రద్దు వ్యవహారంపై తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల వల్ల విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకోవడానికి నీట్ విధానాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 3వ తేదీన జరిగిన ఈ పరీక్షను కేంద్రం రద్దు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. ఇంటర్ మార్కుల ఆధారంగానే మెడికల్ సీట్లు ఇవ్వాలని కోరతూ బుధవారం కేంద్ర ప్రభుత్వానికి ఓలేఖ రాశారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.లక్షలాది మంది విద్యార్థుల ఆశలు గాల్లోనే..ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు సంస్థల నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై సీఎం విజయ్ స్పందిస్తూ.. "కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా డాక్టర్ కావాలని కలలు కంటున్న లక్షలాది మంది విద్యార్థుల ఆశలను, వారి తల్లిదండ్రుల నమ్మకాన్ని పూర్తిగా ముక్కలు చేసింది. జాతీయ స్థాయిలో నిర్వహించే ఇలాంటి పరీక్షల విధానంలో ఎంతటి లోపాలు, నిర్మాణాత్మక వైఫల్యాలు ఉన్నాయో చెప్పడానికి ఈ రద్దు నిర్ణయమే నిదర్శనం" అని లేఖలో పేర్కొన్నారు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) దేశవ్యాప్తంగా 5,432 కేంద్రాలలో ఈ పరీక్ష నిర్వహించగా.. తమిళనాడులోని 31 నగరాల్లో దాదాపు 1.4 లక్షల మంది విద్యార్థులు హాజరు అయ్యారు. ఇప్పుడు పరీక్ష రద్దు కావడంతో ఈ విద్యార్థులంతా చేశారు.

# అధిష్ఠానం అండదండలు పుష్కలంగా ఉన్న కేసీ వేణుగోపాల్‌ను కాదని కేరళం సీఎంగా సతీషన్‌నే ఎందుకు?



**కేరళ:** కేరళం కొత్త సీఎం ఎవరో తేలిపోయింది. గత పది రోజుల నుంచి కొనసాగిన సస్పెన్స్‌కు కాంగ్రెస్ అధిష్ఠానం తెరదించింది. సీనియర్ నేత వీడీ సతీషన్ వైపే మొగ్గు చూపింది. అధిష్ఠానం పలు దఫాలుగా చర్చలు జరిపిన తర్వాత.. సీఎల్పీ కొత్త నేతగా సతీషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ రేసులో కేసీ వేణుగోపాల్, రమేష్ చెన్నితాల కూడా సీఎం పదవి కోసం పోటీపడ్డారు. ముఖ్యంగా కేసీనే సీఎం చేస్తారనే ప్రచారం జరిగింది.పది రోజులుగా కేరళం ముఖ్యమంత్రి ఎంపికపై కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. సీఎంగా వీడీ సతీషన్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. సీఎం పదవి కోసం సతీషన్‌తో పాటు సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్ , రమేష్ చెన్నితాల మధ్య తీవ్ర పోటీ నెలకున్న సంగతి తెలిసిందే. చివరకు కాంగ్రెస్ హైకమాండ్ సతీషన్‌వైపు మొగ్గుచూపింది. గురువారం మధ్యాహ్నం కేరళం ముఖ్యమంత్రిగా ఆయన పేరును ప్రకటించింది. అయితే, ఈ విషయంలో కాంగ్రెస్ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. తమకు అత్యంత నమ్మకస్తుడైన కేసీ వేణుగోపాల్‌ను కాదని, ప్రజామద్దతు ఉన్న వీడీ సతీసన్‌ను తమ కొత్త ప్రభుత్వాధినేతగా ఎంపిక చేసింది. సీఎం రేసులో కేసీతో పోల్చితే సతీసన్ వెనుకబడి ఉన్నారని చాలా మంది భావించారు.ఈ పదవికి కాంగ్రెస్ నిర్దేశించిన అన్ని అర్హతలు వేణుగోపాల్‌కు లేకున్నా.. ఆయనకు అధిష్ఠానం అండదండలు పుష్కలంగా ఉన్నాయి. కేరళం అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ ఘన విజయాన్ని సాధించడంలో కేసీ కూడా కీలక పాత్ర పోషించారు. కొత్తగా ఎన్నికైన 63 మంది ఎమ్మెల్యేలలో 47 మంది కూడా ఆయనకే మద్దతు తెలిపారు. గతంలో కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో మంత్రిగా పనిచేసిన ఆయనకు పరిపాలనా అనుభవం కూడా ఉంది. రాహుల్ గాంధీ కూడా వేణుగోపాల్‌కే ఓటేశారు. దాదాపు ఆయన పేరు ఖరారైంది. కానీ, సతీషన్ పేరును చివరకు ఖరారు చేశారు.

సతీషన్ ఎందుకు?గత సభలో ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిన సతీషన్.. ప్రస్తుత ఎన్నికల్లో పారావూర్ నుంచి గెలిచారు. ఆయనకు ప్రజల మద్దతు ఎక్కువగా ఉంది. వేణుగోపాల్‌ను సీఎంగా చేయొద్దని కేరళంలోని పలు ప్రాంతాల్లో పోస్టర్లు కూడా వెలిశాయి. నెన్మర, కజకూటం, వడకంచేరి, నెడుమంగాడ్, చేర్తాలలో వేణుగోపాల్ సూచించినవారికి కాకుండా వేరొకరిని బరిలోకి దింపి ఉంటే, మరిన్ని సీట్లు గెలిచేవాళ్లమని హైకమాండ్‌తో సతీషన్ చెప్పినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సతీషన్‌కు యూడీఎఫ్ మిత్రపక్షం ఇండియన్ గట్టి మద్దతు ఇచ్చింది

## ముంబై ఇండియన్స్‌కి కొత్త కెప్టెన్.. హార్దిక్, సూర్యకుమార్ ఔట్..!

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ జట్టుకు సరికొత్త కెప్టెన్ వచ్చాడు. హార్దిక్ పాండ్యా గాయం వల్ల, సూర్యకుమార్ యాదవ్ వ్యక్తిగత కారణాల వల్ల పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌కు దూరం కావడంతో, స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తొలిసారి సారథ్య బాధ్యతలు స్వీకరించాడు. ధర్మశాల వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బుమ్రా బౌలింగ్ ఎంచుకున్నాడు. ముంబై జట్టులో రెండు మార్పులు జరగ్గా, ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే గెలవాల్సిన ఒత్తిడిలో ఉన్న పంజాబ్ కింగ్స్ మూడు మార్పులతో బరిలోకి దిగుతోంది.

ముంబై ఇండియన్స్ జట్టుకు కొత్త కెప్టెన్ వచ్చాడు. ఐపీఎల్ 2026లో రెగ్యులర్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా గాయంతో కొన్ని మ్యాచ్‌లకు దూరమైన సమయంలో సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహించాడు. తాజాగా ఈ ఇద్దరూ పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌కు దూరం కావడంతో 13 ఏళ్ల ఐపీఎల్ కెరీర్‌లో తొలిసారి జస్ప్రీత్




బుమ్రా ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా వచ్చాడు. ధర్మశాల వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బుమ్రా.. తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు.

ఇక ఈ మ్యాచ్ కోసం ముంబై ఇండియన్స్ తమ తుది జట్టులో రెండు మార్పులు చేసింది. వ్యక్తిగత కారణాలతో సూర్యకుమార్ యాదవ్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. మరోవైపు ఘజన్‌ఫర్‌ను కూడా ముంబై తప్పించింది. ఇక తాము టాస్ గెలిచినా.. తొలుత బౌలింగ్ ఎంచుకునే వాళ్లమని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ చెప్పాడు. ఈ మ్యాచ్ కోసం ఏకంగా పంజాబ్ కింగ్స్ మూడు మార్పులు చేసింది. ఇప్పటికే ముంబై ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. మరోవైపు వరుసగా నాలుగు మ్యాచ్‌లలో ఓడిపోయిన పంజాబ్ కింగ్స్.. తీవ్ర ఒత్తిడితో ఈ మ్యాచ్ బరిలోకి దిగుతోంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే పంజాబ్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో గెలవడం కీలకం.

తుది జట్లు ఇవే..ముంబై ఇండియన్స్: ర్యాన్ రికల్టన్ (వికెట్ కీపర్), నమన్ ధీర్, తిలక్ వర్మ, షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్, విల్ జాక్స్, రాజ్ బవా, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా (కెప్టెన్), రఘు శర్మఇంపాక్ట్ ప్లేయర్లు: రోహిత్ శర్మ, మయాంక్ రావత్, రాబిన్ మింజ్, క్రిష్ భగత్, ట్రెంట్ బౌల్ట్

పంజాబ్ కింగ్స్: ప్రియాన్ష్ ఆర్యా, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ (వికెట్ కీపర్), కూపర్ కన్నోలీ, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), సూయాంశ్ షెగ్డే, శశాంక్ సింగ్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మార్కో జాన్సెన్, జేవియర్ బార్ట్‌లెట్, అర్షదీప్ సింగ్

## బీసీసీఐ నుంచి వైభవ్ సూర్యవంశీకి పిలుపు.. ఆ జట్టులో చోటు

ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున పరుగుల వరద పారిస్తున్న 15 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ భారత-ఏ జట్టుకు ఎంపికయ్యాడు. జూన్ 9 నుంచి శ్రీలంకలో ప్రారంభం కానున్న శ్రీలంక-ఏ, అఫ్ఘానిస్థాన్-ఏ జట్లతో కూడిన ట్రై సిరీస్ కోసం బీసీసీఐ గురువారం జట్టును ప్రకటించింది. తెలుగు ఆటగాడు తిలక్ వర్మ ఈ జట్టుకు సారథ్యం వహించనుండగా, రియాన్ పరాగ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఐపీఎల్‌లో 440 పరుగులతో ఆరెంజ్ క్యాప్ రేసులో ఏడో స్థానంలో ఉన్న వైభవ్‌కు, భారత్-ఏ తరఫున ఇదే తొలి పిలుపు. ఐపీఎల్ 2025లో సత్తాచాటి 14 ఏళ్ల వయసులోనే ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ కి భారత సెలక్షన్ కమిటీ నుంచి పిలుపు వచ్చింది. అయితే నేరుగా భారత జట్టులోకి కాకుండా.. అంతకంటే ముందే అతడికి పరీక్ష ఎదురుకానుంది. ఈ మేరకు శ్రీలంక-ఏ, అఫ్ఘానిస్థాన్-ఏ జట్లతో ప్రారంభం కానున్న ట్రై సిరీస్ కోసం వైభవ్ సూర్యవంశీ భారత-ఏ




జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఈ మేరకు బీసీసీఐ ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టును గురువారం ప్రకటించింది.

భారత్-ఏ జట్టు ముక్కోణపు సిరీస్ కోసం జూన్‌లో శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. జూన్ 9 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో భారత్ ఏతో పాటు శ్రీలంక ఏ, అఫ్ఘానిస్థాన్ ఏ జట్లు తలపడతాయి. ఈ సిరీస్ కోసం భారత సెలక్షన్ కమిటీ గురువారం జట్టును ఎంపిక చేసింది. తెలుగు క్రికెటర్ తిలక్ వర్మకు సారథ్య బాధ్యతలు అప్ప గించారు. వైస్ కెప్టెన్‌గా ప్రస్తుత ఐపీఎల్‌లో రాజ స్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌ను ఎంపిక చేశారు. ఐపీఎల్ 2026లో సత్తాచాటుతున్న ప్రియాంశ్ ఆర్యా, నిశాంత్ సింధు, హర్ష్ దూబె, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ లాంటి ప్లేయర్లు సైతం ఈ జట్టులో చోటు సంపాదించారు. ఇక 15 ఏళ్ల క్రికెటర్, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఈ జట్టులో చోటు దక్కింది. భారత్-ఏ జట్టు తరఫున అతడు ఎంపిక కావడం ఇదే తొలిసారి. ఈ సిరీస్ ద్వారా అతడు భారత్-ఏ జట్టు తరఫున డెబ్యూ చేయనున్నాడు. ఇక ఈ ట్రై సిరీస్‌లో ప్రతి జట్టు మిగతా 2 జట్లతో రెండేసి మ్యాచ్‌లు ఆడుతుంది. టాప్-2లో నిలిచిన జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్‌లన్నింటికీ శ్రీలంకలోని దంబుల్లా ఆతిథ్యమివ్వనుంది. ముక్కోణపు పోరు ముగిసిన తర్వాత భారత్-ఏ, శ్రీలంక-ఏ రెండు మల్టీ డే మ్యాచ్‌లు కూడా ఆడతాయి. ఈ మ్యాచ్‌ల కోసం త్వరలో భారత జట్టును ప్రకటిస్తామని బీసీసీఐ వెల్లడించింది. ఐపీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 11 మ్యాచ్‌లోల 440 పరుగులు స్కోరు చేశాడు.

## హీటెక్కనున్న ధర్మశాల.. పంజాబ్‌కు చావో రేవో మ్యాచ్

ఐపీఎల్‌లో ఈ రోజు కీలక మ్యాచ్ జరగనుంది. వరుసగా నాలుగు మ్యాచ్‌లలో ఓడిపోయిన పంజాబ్ కింగ్స్‌కు ఇవాళ అగ్ని పరీక్ష. ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్ - ముంబై ఇండియన్స్ మధ్య రసవత్తర మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్‌లో ఇరు జట్లు ఒకసారి తలపడగా అందులో పంజాబ్ విజయం సాధించింది. ఓవరాల్‌గా హెడ్ టు హెడ్ రికార్డులలో కూడా పంజాబ్‌దే పైచేయి. 35 మ్యాచ్‌లు ఆడి అందులో పంజాబ్ 18, ముంబై 17 మ్యాచ్‌లలో గెలిచింది.

ఐపీఎల్ 2026లో భాగంగా 58వ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ - ముంబై ఇండియన్స్ జట్లు తలపడుతున్నాయి. ధర్మశాల వేదికగా జరిగే ఈ మ్యాచ్ పంజాబ్ కింగ్స్‌కి చాలా కీలకం. వరుసగా నాలుగు మ్యాచ్‌లలో ఓటమిపాలైన పంజాబ్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో ఓడిపోతే ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు కూడా చాలా క్లిష్టతరం చేసుకోనుంది. మరోవైపు ముంబై ఇండియన్స్ ఈ సీజన్ నుంచి ఎలిమినేట్ కావడంతో, ఆ జట్టుకు నామమాత్రపు మ్యాచ్‌గానే మిగలనుంది.




ముంబై ఇండియన్స్‌తో ఈ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఒక మ్యాచ్‌లో ఆడింది. ఆ మ్యాచ్‌లో ముంబైను చిత్తుచిత్తుగా ఓడించింది. పంజాబ్ తొలుత ఏడు మ్యాచ్‌లలో ఒక్కటి కూడా ఓడిపోకుండా ముందుకు సాగగా.. ఆ తర్వాత ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ వరుసగా ఓడిపోతూ వస్తోంది. టేబుల్ టాపర్ నుంచి నాలుగో స్థానానికి పడిపోయింది. ఐపీఎల్ చరిత్రలో పంజాబ్ కింగ్స్ ముంబై ఇండియన్స్ జట్లు 35 మ్యాచ్‌లలో తలపడ్డాయి. ఇరు జట్లు పోటాపోటీగా ఆడిన ఈ ఐపీఎల్‌లో పంజాబ్ 18, ముంబై ఇండియన్స్ 17 మ్యాచ్‌లలో విజయం సాధించాయి. పంజాబ్ కింగ్స్ 11 మ్యాచ్‌లలో ఆరు గెలిచి 13 పాయింట్లు సాధించింది. పంజాబ్ ప్లే ఆఫ్స్‌లో అర్హత సాధించాలంటే ఇంకో రెండు మ్యాచ్‌లు కచ్చితంగా గెలవాల్సిందే. చివరి మూడు మ్యాచ్‌లలో పంజాబ్ కింగ్స్ రెండు గెలవాలి. అంటే, ముంబై ఇండియన్స్‌పై జరిగే ఈ మ్యాచ్‌లో కచ్చితంగా గెలిచి తీరాల్సిందే. ఆ తర్వాత రెండు మ్యాచ్‌లలో ఒకటి ఆర్సీబీ, మరొకటి లక్నోతో ఆడనుంది. పంజాబ్ కింగ్స్ జట్టు అంచనాప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, కూపర్ కానీలీ, శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), మార్కస్ స్టాయినీస్, శశాంక్ సింగ్, సూర్యాన్ష్ షెడ్జే, మార్కో యాన్సన్, జేవియర్ బార్ట్‌లెట్ / లాకీ ఫెర్గ్యూసన్, యశ్ ఠాకూర్, అర్ష్‌దీప్ సింగ్, యుజ్వేంద్ర చాహల్. ముంబై ఇండియన్స్ జట్టు అంచనార్యాన్ రికెల్టన్, రోహిత్ శర్మ, నమన్ ధీర్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, విల్ జాక్స్, రాజ్ బవా, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, ఏఎం ఘజనఫర్, జస్ప్రీత్ బుమ్రా, అశ్వనీ కుమార్ / శార్దూల్ ఠాకూర్.

## సెంచరీల్లో మొనగాడు మన విరాట్ కోహ్లీ.. ఈ రికార్డులో కింగ్‌ని కొట్టినోడే లేడు

లెజెండ్రీ క్రికెటర్ విరాట్ కోహ్లి ఐపీఎల్‌లో మరో సెంచరీ నమోదు చేశాడు. ఐపీఎల్ 2026లో భాగంగా రాయ్‌పూర్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లి ఈ శతకం బాదాడు. మొత్తం 9 సెంచరీలతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడిగా కోహ్లి నిలిచాడు. కోహ్లి తర్వాత స్థానంలో జోస్ బట్లర్ 7 సెంచరీలతో ఉన్నాడు. కేఎల్ రాహుల్ 6, సంజూ శాంసన్ 5, శుభ్‌మన్ గిల్ 4 సెంచరీలు నమోదు చేశారు.

ఐపీఎల్ రికార్డుల్లో విరాట్ కోహ్లి పేరిట ఒక బుక్కే ఉంటుంది. ఏ రికార్డు చూసినా అందులో విరాట్ కోహ్లి ఉండాల్సిందే. కింగ్ పరుగుల దాహానికి రికార్డులు సలాములు కొట్టాల్సిందే. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసిన విరాట్ కోహ్లి..



ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక శతకాలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. జోస్ బట్లర్ ఈ రికార్డును అందుకోవడానికి చూసినా కుదర్లేదు. రాయ్‌పూర్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లి సెంచరీ నమోదు చేశాడు. 193 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీ.. విరాట్ కోహ్లి వన్ మ్యాన్ షోతో 19.1 ఓవర్లలో విజయం సాధించింది. 32 బంతుల్లో హాఫ్ సెంచరీ నమోదు చేసిన కోహ్లి, 58 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మ్యాచ్ ఆరంభం నుంచి ముగింపు వరకూ క్రీజులోనే కొనసాగి నాటౌట్‌గా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో విరాట్ కోహ్లి అత్యధికంగా తొమ్మిది సెంచరీలు నమోదు చేశాడు. ఇప్పటి వరకు ఇన్ని సెంచరీలు చేసిన బ్యాటర్ మరొకడు లేడు. 2008లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చి కోహ్లి 2016 వరకూ ఒక్క సెంచరీ కూడా చేయలేదు. 2016లో ఏకంగా నాలుగు సెంచరీలు చేసి రికార్డు సృష్టించాడు. 2019లో ఒకటి, 2023లో రెండు, 2024లో ఒకటి చేశాడు. 2024 తర్వాత రెండేళ్ల గ్యాప్‌లో మళ్లీ ఈ ఏడాది మరో సెంచరీ చేసి మొత్తం 9 శతకాలను తన ఖాతాలో వేసుకున్నాడు. కోహ్లి తర్వాత ఈ రికార్డుకు అతి చేరువగా వచ్చింది మాత్రం జోస్ బట్లరే. ఒకానొక సాధ్యపడలేదు.

## జూఖకు చావు దెబ్బ.. జెమీ ఓవర్టన్‌కు గాయం, రాత్రికి రాత్రే ఇంగ్లండ్‌కు!

సీఎస్కే స్టార్ ఆల్‌రౌండర్ జెమీ ఓవర్టన్ కుడి తొడ గాయంతో జట్టుకు దూరమయ్యాడు. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ ఆడేందుకు ఇకానా స్టేడియానికి వెళ్లిన సమయంలోనే కుడి తొడ గాయంతో బాధపడ్డాడని, వెంటనే స్కాన్స్ కోసం ఇంగ్లండ్‌కు పయనమైనట్లు చెన్నై సూపర్ కింగ్స్ అధికారిక సోషల్ మీడియా పోస్ట్ చేసింది. ఈ సీజన్‌లో జెమీ ఓవర్టన్ సీఎస్కేకు కీలక ప్లేయర్‌గా మారాడు. లక్నోతో జరిగిని చివరి మ్యాచ్‌లోనూ ఓవర్టన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

చెన్నై సూపర్ కింగ్స్‌కి చావు దెబ్బలాంటి వార్త. ఐపీఎల్ 2026లో సీఎస్కే ఈ స్థాయికి వచ్చిదంటే సంజూ శాంసన్‌తో పాటు జెమీ ఓవర్టన్ కూడా ప్రధాన కారణం. బ్యాటింగ్, బౌలింగ్‌తో సీఎస్కేలో ఆశలు రేకెత్తించిన జెమీ ఓవర్టన్ సడెన్‌గా జట్టును వీడాడు. నిన్నటి వరకు బాగానే ఉన్న ఓవర్టన్ కుడి తొడ గాయంతో రాత్రికి రాత్రే లండన్‌కు వెళ్లాడు. ఈ విషయాన్ని సీఎస్కే అధికారికంగా ప్రకటించింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ మరో రెండ్రోజుల్లో ఉండనగా.. సీఎస్కేకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ జెమీ ఓవర్టన్ కుడి తొడ గాయంతో స్వదేశానికి తిరిగి వెళ్లాడు. ఈ




విషయాన్ని సీఎస్కే మే 13 బుధవారం అర్ధరాత్రి తమ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. ఓవర్టన్ గాయంపై మరిన్ని స్కాన్స్ అవసరమని, చికిత్స కోసం యూకేకు వెళ్తున్నట్లు సీఎస్కే తెలిపింది. అయితే, ఐపీఎల్ 2026 మిగతా సీజన్‌కు పూర్తిగా దూరమవుతాడా? మళ్లీ తిరిగి వస్తాడా? అన్న విషయంపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. చెపాక్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓవర్టన్ అద్భుత ప్రదర్శన చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. పవర్ ప్లేలో 91/1తో దూసుకెళ్తున్న లక్నో దూకుడుకు ఓవర్టన్ పగ్గాలు వేశాడు. మూడు కీలక వికెట్లు తీసుకుని లక్నోను 203 పరుగులకు పరిమితమయ్యేలా చేశాడు. ఈ సీజన్‌లో ఓవర్టన్ పది మ్యాచ్‌లు ఆడి 14 వికెట్లు తీసుకున్నాడు. బ్యాటింగ్‌లో కూడా 158.13 స్ట్రయిక్ రేట్‌తో 136 పరుగులు నమోదు చేశాడు.

ఇక ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను వరుస గాయాలు వెంటాడుతున్నాయి. నాథన్ ఎలిస్ మొదలు ఎంఎస్ ధోనీ, ఆయుష్ మాత్రే, రామకృష్ణ ఘోష్ ఇప్పుడు జెమీ ఓవర్టన్ ఒకరి తర్వాత ఒకరు గాయపడుతూనే ఉన్నారు. రామకృష్ణ ఘోష్ స్థానంలో ఇప్పటికే కర్ణాటక ఆటగాడు మెక్‌నీల్ నరోన్హాను సీఎస్కే జట్టులోకి తీసుకుంది. జెమీ ఓవర్టన్‌పై పూర్తి స్థాయి సమాచారం లేకపోవడంతో ప్రస్తుతానికి అతని స్థానంలో స్పెన్సర్ జాన్సన్‌తో బౌలింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభంలో వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిన చెన్నై సూపర్ కింగ్స్.. ఇప్పుడు హ్యాట్రిక్ విక్టరీలతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. 11 మ్యాచ్‌లలో 12 పాయింట్లు సాధించిన సీఎస్కే ప్లే ఆఫ్స్ రేసులో దూసుకుపోతోంది.

## 2026 పాయింట్స్ టేబుల్ టాపర్‌గా ఆర్సీబీ.. కేకేఆర్ కథ కంచికే.. సన్‌రైజర్స్, సీఎస్కే అక్కడే!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు - కోల్‌కతా నైట్ రైడర్స్ మ్యాచ్ ఫలితం పాయింట్ల పట్టికపై పెద్దగా ప్రభావం చూయించలేదు. గుజరాత్ టైటాన్స్‌ను కిందకి దించి ఆర్సీబీ తన అగ్రస్థానాన్ని మళ్లీ నిలబెట్టుకోగా.. గుజరాత్ టైటాన్స్ రెండో స్థానానికి వచ్చింది. కోల్‌కతా నైట్ రైడర్స్ ఎనిమిదో స్థానంలోనే ఉండి ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు కోల్పోయింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో ఉండగా.. వరుస విజయాలతో ఉన్న సీఎస్కే ఐదో స్థానంలో కొనసాగుతోంది.

డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఐపీఎల్ 2026లోకి అడుగుపెట్టిన ఆర్సీబీ.. అదరగొట్టే ఆటతో ప్లేఆఫ్స్ స్థానాన్ని దాదాపుగా ఖరారు చేసుకుంది. రాయ్‌పూర్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లి సెంచరీ బాదడంతో.. బెంగళూరు సునాయ ాసంగా గెలుపొందింది. ఈ విజయంతో ఆర్సీబీ ఐపీఎల్ పాయింట్ల పట్టికలో అగ్రసా ్థనానికి చేరుకుంది. ఫలితంగా గుజరాత్ టైటాన్స్ అగ్రస్థానం నుంచి రెండో స్థానానికి పడిపో యింది. మిగతా జట్ల స్థానాలేవీ మారలే దు. మంగళవారం రాత్రి సన్‌రైజర్స్ హైదం ాబాద్‌పై తిరుగులేని విజయం సాధించిన గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో మొదటి స్థానానికి చేరుకోగా.. ఆ తర్వాత రోజే కేకేఆ ర్‌ను ఓడించి ఆర్సీబీ తన స్థానాన్ని తాను కాపాడుకుంది. గ్రూప్ స్టేజ్‌కి ఇంకో రెండు




మ్యాచ్‌లే మిగిలున్నా ఇప్పటి వరకు ఏ జట్టు కూడా ప్లే ఆఫ్స్ స్థానాన్ని ఖరారు చేసుకోకపోవడం గమనార్హం. అన్ని జట్లు నేనంటే నేను అన్నట్టు ప్లే ఆఫ్స్ రేసులో దూసుకుపోతున్నాయి.

పాయింట్ల పట్టికలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 16 పాయింట్లతో అగ్ర స్థానంలో నిలవగా, గుజరాత్ టైటాన్స్ కూడా 16 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఆర్సీబీ నెట్ రన్‌రేట్ ఎక్కువగా ఉండటంతో ఫస్ట్ ప్లేస్‌లో కూర్చుంది. ఈ రెండు జట్లు కూడా 12 మ్యాచ్‌లు ఆడిన ఇంకో రెండు మ్యాచ్‌లు మిగిలున్నాయి. ఇక మూడో స్థానంలో 14 పాయింట్లతో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఉండగా, నాలుగో స్థానంలో 13 పాయింట్లతో పంజాబ్ కింగ్స్ కొనసాగుతోంది. చెన్నై సూపర్ కింగ్స్ వరుస విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులో దూసుకొస్తోంది. 11 మ్యాచ్‌లలో ఆరు గెలిచి 12 పాయింట్లతో ఐదో స్థానంలో ఉండగా.. రాజస్థాన్ రాయల్స్ స్థానంలో ఉంది.

## రోహిత్ శర్మ రికార్డును సమం చేసిన విరాట్ కోహ్లి.. ఐపీఎల్ తోపు బ్యాటర్లు వీళ్లే!




టీమిండియా లెజెండ్రీ బ్యాటర్లు రో - కో (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి) ఐపీఎల్‌లో ఓ రికార్డులో సరిసమానంగా నిలిచారు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు దక్కించుకన్న ఆటగాడిగా ఇప్పటి వరకు టాప్‌లో ఉన్న రోహిత్ శర్మను.. కేకేఆర్ మ్యాచ్ తర్వాత విరాట్ కోహ్లి అందుకున్నాడు. ఈ ఇద్దరూ 21 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు దక్కించుకోగా, ఆ తర్వాత స్థానంలో 18 అవార్డులతో ధోనీ ఉన్నాడు.

ఇండియన్ ప్రీమియర్ లీగ్ హిస్టరీలో తోపు బ్యాటర్ అంటే ముందుగా గుర్తొచ్చేది విరాట్ కోహ్లినే. ఏ రికార్డు తీసుకున్నా కింగ్ కోహ్లి పేరు లేకుండా ఉండదు. అత్యధిక పరుగులు, అత్యధిక సెంచరీలు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌లు ఇలా ఏ లిస్ట్ తీసుకున్నా విరాట్ కోహ్లి మనకు అక్కడ కనిపిస్తాడు. కానీ.. ఇన్నాళ్ల పాటు రోహిత్ శర్మ పేరిటే ఉన్న ఆ ఒక్క రికార్డును మాత్రం విరాట్ కోహ్లి చేరుకున్నాడు. ఐపీఎల్‌లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌లు అందుకున్న ఆటగాడు ఎవరైనా ఉన్నారంటే అది రోహిత్ శర్మనే. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను హిట్‌మ్యాన్ సొంతం చేసుకున్నాడు. 21 సార్లు రోహిత్ ఈ అవార్డు అందుకోగా.. కోల్‌కతా నైట్ రైడర్స్‌పై జరిగిన మ్యాచ్‌లో కోహ్లి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుని హిట్ మ్యాన్ సరసన చేరాడు. కేకేఆర్‌పై విన్నింగ్స్ నాక్‌తో ఐపీఎల్ చరిత్రలో 21 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి తర్వాత స్థానాల్లో ఎంఎస్ ధోనీ 18 అవార్డులతో ఉన్నాడు.

విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఈ ఇద్దరూ టీ20, టెస్టు క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే. టీ20 వరల్డ్‌కప్ 2024 విజేతగా నిలిచిన తర్వాత ఈ లెజెండ్స్ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ పలకగా.. ఐపీఎల్ 2025 తర్వాత నెలకొన్న కొన్ని అసాధారణ పరిస్థితులతో టెస్టు క్రికెట్‌కు తొలుత రోహిత్ రిటైర్మెంట్ ఇవ్వడం, ఆ వెంటనే విరాట్ కోహ్లి గుడ్ బై చెప్పడం అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. టెస్టులకు గుడ్ బై చెప్పిన తర్వాత ఈ ఇద్దరూ వన్డే ఫార్మాట్‌లో వీరోచితంగా ఆడుతూ టీమిండియా విజయాల్లో కీలక పాత్ర పోషించారు. అతికొద్ది కాలంలోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి వన్డే ఫార్మాట్‌లో నెంబర్ వన్ బ్యాటర్‌గా ఒకరి తర్వాత ఒకరు నిలిచారు. ఇక ఐపీఎల్ 2026లో కూడా ఈ ఇద్దరూ ఆరెంజ్ క్యాప్‌లను సొంతం చేసుకున్నారు. రోహిత్ శర్మ గాయాలతో కొన్ని మ్యాచ్‌లు దూరమవ్వగా.. విరాట్ కోహ్లి జ్వరం వచ్చినా మ్యాచ్ ఆడాడు. ఈ సీజన్‌లో ఆరు మ్యాచ్‌లు ఆడిన రోహిత్ శర్మ 243 పరుగులు చేయగా..

## హీరో అవుతాడు అనుకుంటే జీరో అయిన జేకబ్ బెతెల్.. 6 మ్యాచ్‌లలో 85 పరుగులే!

ఇంగ్లండ్ యువ ఆల్‌రౌండర్ జేకబ్ బెతెల్ ఐపీఎల్ 2026లో విఫలమయ్యాడు. ఈ ఐపీఎల్ ప్రారంభానికి ముందు జరిగిన టీ20 వరల్డ్‌కప్‌లో బెతెల్ కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. ముంబై వేదికగా భారత్‌తో జరిగిన సెమీ ఫైనల్‌లో 48 బంతుల్లోనే 105 పరుగులు చేసి జట్టు విజయం కోసం పోరాడాడు. కానీ ఈ ఐపీఎల్‌లో చెప్పుకోదగ్గ స్థాయిలో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. 6 మ్యాచ్‌లలో 70 బంతులు ఆడిన బెతెల్ కేవలం 85 పరుగులు మాత్రమే చేశాడు. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ ఇంగ్లండ్ హీరో జేకబ్ బెతెల్.. ఐపీఎల్ 2026లో జీరో అయ్యాడు. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన బెతెల్.. సగం మ్యాచ్‌లు తర్వాత ఆర్సీబీలో జాయిన్ అయ్యాడు. ఫిలిప్ సాల్ట్ గాయంతో దూరమవ్వడంతో జట్టులోకి వచ్చిన ఓపెనర్ బెతెల్, ఆ స్థాయిలో రాణించలే పోయాడు. విరాట్ కోహ్లితో కలిసి ఇన్నింగ్స్‌ని ఆరంభించి చెప్పుకోదగ్గ స్కోర్ కూడా చేయలేకపోయాడు. ఐపీఎల్ 2026లో జేకబ్ బెతెల్ చేసిన హైయెస్ట్ స్కోర్ 27 పరుగులు.



ఆరు మ్యాచ్‌లు ఆడితే అందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేదు. ఇంగ్లండ్ టెస్టు, టీ20 జట్టుకు వెన్నెముకగా మారిన జేకబ్ బెతెల్ ఐపీఎల్‌లో మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యాడు. వరుసగా ఆరు అవకాశాలు ఇచ్చినా తనను తాను నిరూపించుకోవడంలో విఫలమ య్యా డు. ఆరు మ్యాచ్‌లలో మొత్తం కలిపి 70 బం తులు ఆడిన బెతెల్ 121.43 స్ట్రయిక్ రేట్‌తో కేవలం 85 పరుగులు మాత్రమే చేశాడు. గుజరాత్ టైటాన్స్‌తో ఆడిన తొలి మ్యాచ్‌లో 10 బంతుల్లో 14, ఢిల్లీ క్యాపిటల్స్‌పై 11 బంతుల్లో 20, గుజరాత్‌పై 5 బంతుల్లో 5, లక్నోపై 5 బంతుల్లో 4, ముంబై ఇండియన్స్‌పై 27 బంతుల్లో 27, కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 12 బంతుల్లో 15 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో కేవలం మూడు సిక్సర్లు మాత్రమే నమోదుచేయగలిగాడు.

2025లో ఐపీఎల్ ఎంట్రీ ఇచ్చిన జేకబ్ బెతెల్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు సొంతం చేసుకుంది. ఆ సీజన్‌లో ఆర్సీబీ కేవలం రెండు మ్యాచ్‌లలోనే అవకాశం కల్పిం చగా 55 హైయెస్ట్‌తో 67 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2025 తర్వాత ఇంగ్లండ్ అన్ని ఫార్మాట్లలోనూ సెంచరీ నమోదు చేశాడు. ముఖ్యంగా టీ20 వరల్డ్‌కప్ 2026లో భారత్‌పై జరిగిన సెమీ ఫైనల్‌లో 48 బంత ుల్లోనే 105 పరుగులు చేసి జట్టును గెలిపిం చినంత పని చేశాడు. గాయం కారణంతో ఇంగ్లండ్‌కు వెళ్లిన ఫిల్ సాల్ట్ మళ్లీ తిరిగి వచ్చేశాడు. జేకబ్ బెతెల్ కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో రాణించలేకపోవడంతో రానున్న మ్యా చ్‌లలో ఫిల్ సాల్ట్‌ను రీప్లేస్ చేసే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో ఫిల్ సాల్ట్ మొదటి ఆరు నమోదు చేశాడు.

# ఉరేసుకుని చనిపోతానని బెదిరించిన రామ్ చరణ్ ఫ్యాన్.. దెబ్బకు 'పెద్ది' పవర్‌ప్లే టూర్ ప్లాన్ రిలీజ్ చేసిన టీమ్!



రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' సినిమా మరికొన్ని రోజుల్లో రిలీజ్ కానుంది. అయితే ప్రమోషన్స్ చేయడం లేదంటూ ఒక మెగా అభిమాని ఉరేసుకుంటానని లెటర్ రాశాడు. దీనిపై మేకర్స్ స్పందించి 'పవర్‌ప్లే టూర్' ప్లాన్ ప్రకటించారు. మే 18న ముంబైలో ట్రైలర్ లాంచ్‌తో మొదలై, జూన్ 2 వరకు దేశంలోని ప్రధాన నగరాల్లో భారీ ఈవెంట్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బుచ్చిబాబు దర్శకత్వంలో జూన్ 4న విడుదల కానున్న ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా కోసం ఏఆర్ రెహమాన్ భోపాల్ లో సంగీత విభావరిని కూడా ప్లాన్ చేశారు. ఉరేసుకుని చనిపోతానని బెదిరించిన రామ్ చరణ్ ఫ్యాన్.. దెబ్బకు పవర్‌ప్లే టూర్ ప్లాన్ రిలీజ్ చేసిన 'పెద్ది' టీమ్! పెద్ది సినిమా మరో 20 రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్ చరణ్ హీరోగా నటించిన ఈ పాన్ ఇండియా మూవీ జూన్ 4న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. అయితే రిలీజ్ డేట్ దగ్గర పడుతున్నా, ప్రమోషన్స్ చేయడం లేదని మెగా అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి క్రేజ్ ఉన్న సినిమాకి నేషనల్ వైడ్ గా ప్రచారం చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మేకర్స్ సైడ్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేదని ఓ ఫ్యాన్ అయితే ఏకంగా సూసైడ్ చేసుకుంటానని బెదిరించాడు. దీంతో చిత్ర బృందం ప్రమోషనల్ కార్యక్రమాల గురించి పోస్ట్ పెట్టింది. "మన సినిమా ఇంక 20 రోజుల్లో ఉంది. కానీ ప్రమోషన్స్ ఏం ప్లాన్ చేయడం లేదు. ఒక ప్లానింగ్ లేదు.. ఒక షెడ్యూల్ లేదు. మేము ఆల్రెడీ గేమ్ చేంజర్' ప్రొడ్యూసర్, డైరెక్టర్ లేజీనెస్ తో విసిగిపోయాం. ఇప్పుడు మీరైనా మా ఫ్యాన్స్ బాధ అర్థం చేసుకోండి. మీరు ఇంకా ప్రమోషన్ షెడ్యూల్ రిలీజ్ చెయ్యకపోతే నేను ఫ్యాన్ కి ఉరి పెట్టుకొని చనిపోతాను. మీ వల్ల మెంటల్ టార్చర్ మాకు. మా లైఫ్ లో ఉన్న బాధల కన్నా మీ టార్చర్ ఎక్కువైంది. రామ్ చరణ్ బ్రో.. నువ్వు ఆడుకో" అంటూ =జ కల్ట్ ఫ్యాన్ ఒకరు పెద్ది దర్శక నిర్మాతలకు ఒక లెటర్ రాశాడు. దీనిపై పెద్ది టీమ్ తాజాగా స్పందించింది. మే 18 నుంచి జూన్ 2వ తేదీ వరకూ చేయబోయే ప్రమోషన్స్ వివరాలు వెల్లడించింది. "పెద్ది అనేది కేవలం ఒక సినిమా కాదు. అది మిమ్మల్ని కుదిపేసే తుఫాను, మీ మదిలో నిలిచిపోయే కథ, మీ హృదయాన్ని తాకే ప్రపంచం. కల ఎంత పెద్దదైతే... బాధ్యత అంత పెద్దది అవుతుంది. ఇక ఇప్పుడు పెద్ది పవర్‌ప్లే టూర్‌కు సమయం ఆసన్నమైంది. మే 18 – ముంబై, మే 22 – ఉప్పల్ స్టేడియం, మే 23 – భోపాల్, మే 24 – బెంగళూరు, మే 28 – ఢిల్లీ, మే 30 – చెన్నై, జూన్ 1 – విజయనగరం, జూన్ 2 – హైదరాబాద్ నగరాల్లో ప్రచారం చేయనున్నాం.

# సూర్య 'వీరభద్రుడు' షోలు క్యాన్సిల్.. క్షమాపణలు చెప్పిన కరుప్పు టీమ్!



తమిళ స్టార్ హీరో సూర్య, త్రిష జంటగా నటించిన 'వీరభద్రుడు' (తమిళంలో 'కరుప్పు') చిత్ర విడుదలకు తొలిరోజే గట్టి షాక్ తగిలింది. మే 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కావాల్సిన ఈ సినిమా షోలు నిలిచిపోయాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, ఓవర్సీస్‌లోనూ ప్రదర్శనలు నిలిచిపోవడంతో నిర్మాత ఎస్ఆర్ ప్రభు అభిమానులకు క్షమాపణలు చెప్పారు. బకాయిల చెల్లింపుల విషయంలో ఫైనాన్షియర్లతో చర్చలు జరుగుతున్నాయని, సమస్య కొలిక్కి వస్తే షోలు పడే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.

'వీరభద్రుడు' మార్నింగ్ షోలు క్యాన్సిల్.. క్షమాపణలు చెప్పిన సూర్య కరుప్పు టీమ్!

తమిళ హీరో సూర్య నటించిన తాజా చిత్రం 'కరుప్పు'. ఆర్జే బాలాజీ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని తెలుగులో 'వీరభద్రుడు' పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇందులో త్రిష హీరోయిన్ గా నటించింది. మే 14న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తుండగా.. వారికి ఇపుడు షాక్ తగిలింది. ఈ మూవీ షోలు క్యాన్సిల్ అయ్యాయి. షెడ్యూల్ ప్రకారం 'వీరభద్రుడు' సినిమా ఇవాళ గురువారం థియేటర్లలోకి రావాల్సి ఉంది. కానీ విడుదలకు ముందు ఊహించని విధంగా ఈ సినిమాకి ఆర్థికపరమైన చిక్కులు ఎదురైనట్లు తెలుస్తోంది.

# రాజీవ్ కనకాల స్కూల్ వివాదంలో అసలు నిజాలివే.. 'సమయం తెలుగు'తో చీమా అధ్యక్షుడు పవన్

ఏదో స్కూల్ ఫంక్షన్‌కి పిలిచారూ.. ఎక్కువ మార్కులు వచ్చిన స్టూడెంట్స్‌కి నాలుగు మంచి మాటలు చెప్పమన్నారు. చీఫ్ గెస్ట్‌గా పిలిచినప్పుడు ఎవరైనా ఆ స్కూల్ గురించి పాజిటివ్‌గానే కదా చెప్తారు. కానీ రాజీవ్ కనకాల ఆ స్కూల్ గురించి పాజిటివ్‌గా మాట్లాడటమే ఇప్పుడు నెగిటివ్ అయ్యింది. అది ఎంతవరకూ వెళ్లిందంటే.. చేతులు జోడించి నాకేం తెలియదు.. నా వీడియోలు, ఫొటోలు స్కూల్ ప్రమోషన్స్‌కి వాడొద్దు అని చెప్పేంతగా. అ లు రాజీవ్ కనకాల స్కూల్ వివాదం ఏంటి? ఎందుకు ఆయన వీడియో విడుదల చేశారో పూర్తి వివరాలు ఈ కథనంలో చూద్దాం .సీనియర్ నటుడు, యాంకర్ సుమ కనకాల భర్త రాజీవ్ కనకాల ఓ స్కూల్ వివాదంలో ఇరుక్కున్నారు. ఏదైనా స్కూల్ ఈవెంట్ కానీ.. కాలేజ్ ఈవెంట్ కానీ.. గ్రాండ్‌గా జరగాలంటే యాజమాన్యానికి ముందు వచ్చే ఆలోచన.. ఎవరైనా సెలబ్రిటీని తీసుకుని వద్దాం అని. సెలబ్రిటీలు వస్తే పిల్లలతో పాటు వాళ్ల పేరెంట్స్ కూడా యాక్టివ్‌గా పాల్గొంటారూ.. కావాల్సినంత పబ్లిసిటీ వస్తుందనే ఉద్దేశంతో ఏ చిన్న ఈవెంట్ జరిగినా కూడా సెలబ్రిటీలను గెస్ట్‌ల ుగా పిలుస్తుంటారు. అలా.. హైదరా బాద్‌లో వైబ్రాంట్ అనే స్కూల్ ఓ ఈవెంట్ నిర్వ౹ంచగా.. దానికి చీఫ్ గెస్ట్‌గా రాజీవ్ కనకాలను పిలిచారు. టెన్త్‌లో అత్యధిక మార్కులు వచ్చిన స్టూడెంట్స్‌కి రాజీవ్ కనకాల చేతులపై షీల్డ్ అందజేశారు. స్కూల్ ఈవెంట్ అంటే పెద్దగా వివాదాలు ఏముటాయి? పిల్లలు, పేరెంట్స్, సన్మానాలు, సత్కారాలు ఇవే కదా అని అనుకోవచ్చు. ఇక్కడ నటుడు రాజీవ్ కనకాల కూడా అదే అనుకున్నారు. వాళ్లు చీఫ్ గెస్ట్‌గా పిలవగానే ఈయన వెళ్లిపోయారు. తీరా సన్మాన కార్యక్రమాలు జరుగుతుండగా.. నవ తెలంగాణ విద్యార్థి శక్తి ఆర్గనైజేషన్ వాళ్లు ఒక్కసారిగా ముట్టడించారు. ఆ స్కూల్‌కి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు లేవని.. అలాంటి స్కూల్ ఫంక్షన్‌కి ఎలా హాజరౌతాం



అంటూ చీఫ్ గెస్ట్‌గా వచ్చిన రాజీవ్ కనకాలని నిలువరించారు. అక్కడ స్కూల్ యాజమాన్యానికి విద్యార్థి సంఘానికి మధ్య గట్టిగానే వాదనలు జరిగాయి. బౌన్సర్లను రంగంలోకి దించే వరకూ ఈ వివాదం వెళ్లింది. అయితే జరిగిన ఇష్యూపై నటుడు రాజీవ్ కనకాల హుందాగా స్పందిస్తూ.. అసలు ఆ స్కూల్‌కి తనకి ఎలాంటి సంబంధం లేదని.. వాళ్లు చీఫ్ గెస్ట్‌గా పిలిస్తే వెళ్లాను తప్పితే ఆ స్కూల్‌ని ప్రమోట్ చేయాలనేది తన ఉద్దేశం కాదంటూ వీడియో విడుదల చేశారు రాజీవ్ కనకాల. అయితే అసలు ఆ స్కూల్ వివాదం ఏంటి? రాజీవ్ కనకాలను నవ తెలంగాణ విద్యార్థి శక్తి ఎందుకు అడ్డుకుంది? ఆ తరువాత జరిగిన పరిణామాలపై 'సమయం తెలుగు'కి తెలియజేశారు చీమా అధ్యక్షులు పవన్. సమయం తెలుగుతో ఆయన మాట్లాడుతూ.. 'రాజీవ్ కనకాల గారు ఇంత పాజిటివ్‌గా రియాక్ట్ అవుతారని మేం అనుకోలేదు. జరిగిన ఇష్యూపై ప్రశ్నిద్దాం అనే వెళ్లాం. అసలు వివాదం ఏంటంటే.. వైబ్రాంట్ స్కూల్ అంటే దానికి మేనేజ్‌మెంట్ వేరే ఉండేది. యాజమాన్యం మారుతుందని దానివల్ల స్టూడెంట్స్‌కి నష్టం జరుగుతుందని కొంత మంది పేరెంట్స్ మమ్మల్ని సంప్రదించారు. తీరా మేం వెళ్లాక.. కొత్త స్కూల్ ఓపెన్ అవుతుందని అన్నారు. మా ప్రశ్న ఏంటంటే.. ఒకే బోర్డ్‌పై రెండు స్కూల్స్ ఎలా ఓపెన్ చేస్తారని. మేం ఆ స్కూల్‌కి ఇంకా వివరాలు కనుక్కుంటే అసలు ఆ స్కూల్‌కి పర్మిషన్స్ లేవని తెలిసింది. ఎంఈవో నుంచి కూడా పర్మిషన్ రాలేదని తెలిసింది.

# 'సినిమా బండి'లో మరిడేశ్ బాబు పాత్ర రావడం నా అదృష్టం

సినిమా బండి మూవీలో మరిడేశ్ బాబు పాత్రలో నటించి ఎంట్రీతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు రాగ్ మయూర్. 2021లో విడుదలైన సినిమా బండి మే 15తో సక్సెస్‌ఫుల్‌గా ఐదేళ్లు పూర్తి చేసుకుంటుంది. తనకు మంచి అవకాశాన్ని ఇచ్చిన డైరెక్టర్ ప్రవీణ్ కండ్రేగుల, నిర్మాతలు రాజ్–డీకేకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

ఈ సందర్భంగా చేసిన చిట్‌చాట్‌లో రాగ్ మయూర్ మాట్లాడుతూ.. నటుడిగా కెరీర్ ప్రారంభించిన తొలి సినిమాకే నాకు మరిడేశ్ బాబు లాంటి అద్భుతమైన పాత్ర రావడం అదృష్టంగా భావిస్తున్నా. అంతకంటే మంచి డెబ్యూను కోరుకోలేనని.. సినిమా బండి తనకు యాక్టర్‌గా మంచి గుర్తింపు తీసుకొచ్చిందన్నాడు. పాపులర్ హిందీ వెబ్ సిరీస్ ' పంచాయత్ ' రీమేక్‌గా వచ్చిన ' సివరాపల్లి ' లో రాగ్ మయూర్ కనబరిచిన యాక్టింగ్.. తను లీడ్ రోల్‌లో సినిమాను మొదటి నుంచి చివరి వరకు హ్యాండిల్ చేయగలడని



నిరూపించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ తర్వాత వీరాంజనేయులు విహార యాత్ర, కీడాకోలా, గాంధీతాతా చెట్టు సినిమాల్లో నటించాడు. ఈ సినిమాలతో యూత్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యాడు రాగ్ మయూర్. గతేడాది సమంత తెరకెక్కించిన శుభం సినిమాలో గెస్ట్ రోల్‌లో కూడా మెరిశాడు. అది చిన్న కామియో రోల్ అయినా ఓ బ్లాక్ బస్టర్ సినిమాలో భాగమవడం ఎప్పుడూ సంతోషంగానే ఉంటుందన్న రాగ్ మయూర్ ఈ సినిమాలో ఛాన్స్ ఇచ్చిన సమంతకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

# 'మీకు ఎవరు చెప్పారు..?' శివకార్తికేయన్ మావీరన్ సీక్వెల్‌పై క్లారిటీ వచ్చేసినట్టే..!




తెలుగులో కూడా సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న కోలీవుడ్ స్టార్ యాక్టర్లలో ఒకరు శివకార్తికేయన్ ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం మావీరన్. మడొన్నే అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ మూవీ తెలుగులో మహావీరుడు టైటిల్‌తో విడుదలైంది. ఈ చిత్రంలో స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ హీరోయిన్‌గా నటించింది. సునీల్ కీలక పాత్రలో నటించాడు. ఈ చిత్రాన్ని శాంతి టాకీస్ బ్యానర్‌పై అరుణ్ విశ్వ నిర్మించగా.. భరత్ శంకర్ సంగీతం అందించాడు. థియేటర్లలో విడుదలైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ టాక్ రాగా.. ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. కాగా ఈ సినిమాకు సీక్వెల్ ఉండబోతుందా.. అన్న దానిపై నిర్మాత అరుణ్ విశ్వ క్లారిటీ ఇచ్చాడు. మావీరన్ సినిమాను మూడుసార్లు చూశాను. అద్భుతమైన సినిమా, కాన్సెప్ట్. దురదృష్టవశాత్తు మనం సీక్వెల్‌ను చూడలేం.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యూజర్ కామెంట్ పోస్ట్ చేశాడు. దీనికి నిర్మాత అరుణ్ విశ్వ స్పందిస్తూ.. మీకు ఎవరు చెప్పారు..? అని రిప్లై ఇచ్చాడు. అంటే సీక్వెల్ ఉండదని మీకెవరు వచ్చేసినట్టైంది.

# సినిమా షూటింగ్‌కి పారిస్ వెళ్లి షాపింగ్‌లు.. పీకి పక్కనెట్టిన దర్శకుడు.. నటి సునయన ఆవేదన

ఆమని, ఝాన్సీ, అన్నపూర్ణమ్మ, పాయల్ రాధాకృష్ణ, జినిషా అలీశెట్టి, రూపాశ్రీనివాస్, సునయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'హ్యాపీ జర్నీ'. ఏడుగురు మహిళల ప్రయాణం నేపథ్యంలో వస్తున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌లో తన ఫోటో లేకపోవడంపై నటి సునయన బాదం ఆవేదన వ్యక్తం చేసింది. పారిస్ షూటింగ్‌లో అందుబాటులో లేకుండా షాపింగ్‌కు వెళ్లడం వల్లే ఫోటో తీయలేకపోయామని దర్శకుడు అభిరామ్ బదులిచ్చాడు. అయితే ఇదంతా మిస్ కమ్యూనికేషన్ వల్ల జరిగిందని, కానీ పోస్టర్ లో లేకపోవడం బాధ కలిగించిందని వివరణ ఇచ్చింది. 'అమ్మోరు' సినిమాలో అమ్మవారి పాత్రలో అలరించిన నటి సునయన బాదం గురించి ప్రేక్షకులకు తెలిసే ఉంటుంది. యాంకర్‌గా, వాయిస్ ఓవర్ ఆర్టిస్టుగా, ఆర్జేగా పనిచేసిన ఆమె.. ప్రస్తుతం క్యారక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే సునయన.. 'ఫ్రస్ట్రేటెడ్ ఉమెన్'గా



పాపులారిటీ సంపాదించుకుంది. మహిళల జీవితాల్లో ఎదురయ్యే వివిధ సమస్యలపై తనదైన శైలిలో అక్కసు వెళ్లగక్కుతూ, నవ్వులు పూయించింది. అయితే ఇప్పుడు తాను నటించిన సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ లో తన ఫోటో లేకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ వార్తల్లో నిలిచింది. ఆమని, ఝాన్సీ, అన్నపూర్ణమ్మ, పాయల్ రాధాకృష్ణ, జినిషా అలీశెట్టి, రూపాశ్రీనివాస్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ' హ్యాపీ జర్నీ '. ఇందులో సునయన కూడా ఒక పాత్ర పోషించింది. అభిరామ్ నాయుడు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని బాలాజీ గుత్తా, కౌశిక్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఏడుగురు మహిళల జీవితాలు, వారి భావోద్వేగాలు ప్రధానంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. యూరప్‌లోని పారిస్, మౌంట్‌పెలియర్ వంటి అందమైన ప్రదేశాల్లో షూటింగ్ చేసినట్లు చిత్ర బృందం చెబుతోంది. బుధవారం ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. అయితే ఇందులో సునయన కనిపించలేదు. ఈ విషయంలో ఆమె ఎమోషనల్ అవుతూ ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. "ఇది నిజంగా నాకు షాకింగ్ గా అనిపిస్తోంది. ఎవరికైనా పోస్టర్లు, టీజర్, ట్రైలర్లు చాలా ముఖ్యం. 'హ్యాపీ జర్నీ' ఫస్ట్ లుక్ పోస్టర్ లో నేను లేకపోవడం బాధగా ఉంది. బయటి దేశాలకు వెళ్లినప్పుడు, గ్యాప్ దొరికితే కొన్నా కొనకపోయినా షాపింగ్ కి వెళ్తుంటారు. అంత మాత్రానికే పోస్టర్ లో లేకుండా చేస్తారా?. నేను ఎందుకు లేను అని అడిగే పర్సన్ కాదు. కానీ నాకు చాలా బాధనిపించింది అడుగుతున్నా. పోస్టర్లో నువ్వు లేవేంటి అని ఇంట్లోవాళ్లు అడుగుతున్నారు" అంటూ సునయన ఓ వీడియో పోస్ట్ చేసింది. "ఇది అక్షరాలా నిజం.. కొన్ని ప్రయాణాలు మనకు ఎంతో నేర్పిస్తాయి. దీనిపై 'హ్యాపీ జర్నీ' టీమ్, దర్శకుడు అభిరామ్ నాయుడు ఏమంటారో చూద్దాం" అని కామెంట్ పెట్టింది. ఇది అన్యాయం అంటూ ఇన్స్టా స్టోరీ యాడ్ చేసింది.

# జూనియర్ ఎన్టీఆర్ గిఫ్ట్ లాంటివాడు.. రాహుల్ దేవ్ కామెంట్స్ వైరల్



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ రాహుల్ దేవ్. ఆకాశ వీధిలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ ఢిల్లీ యాక్టర్ సింహాద్రి, సీతయ్య, మాస్, అతడు సినిమాలతో సూపర్ పాపులారిటీ సంపాదించాడు. జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి ఆంధ్రావాలా, సింహాద్రి, నరసింహుడు, దమ్ము సినిమాల్లో విలన్‌గా నటించాడు రాహుల్ దేవ్. తారక్ యాక్టింగ్‌పై రాహుల్ దేవ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు అభిమానుల్లో జోష్ నింపుతున్నాయి. తెలుగు యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ మనందరికీ ఓ గిఫ్ట్ లాంటి వాడని, అతని స్క్రీన్ ప్రజెన్స్ అద్భుతంగా ఉంటుందన్నాడు. ఓ ఇంటర్వ్యూలో రాహుల్ దేవ్ మాట్లాడుతూ.. తారక్ ఎక్స్‌ప్రెషన్స్, సహజత్వం అద్భుతమైన కామిక్ టైమింగ్, ఎనర్జీ ఉన్న బాలీవుడ్ యాక్టర్ గోవిందాను గుర్తుకు తెస్తుంది. చాలా మంది సమకాలీన యాక్టర్లలో అరుదైన జీనియస్ లెవల్ టాలెంట్ జూనియర్ ఎన్టీఆర్ సొంతమని ప్రశంసించాడు. రాహుల్ దేవ్ కామెంట్స్ చదివిన తారక్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆర్ఆర్ఆర్ స్టార్‌పై రాహుల్‌దేవ్ కామెంట్స్‌కు స్వాగతం పలికిన అభిమానులు నెట్టింట తెగ వైరల్ చేస్తున్నారు. పాన్ ఇండియా పాపులారిటీని ఎంజాయ్ చేస్తూనే బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడు తారక్. తెలుగులో చివరగా జాక్ సినిమాలో నటించిన రాహుల్ దేవ్ ప్రస్తుతం రెండు హిందీ సినిమాలతో బిజీగా ఉన్నాడు.

# కామెడీకి ప్రెస్‌మీట్లు పెట్టొద్దన్న నాగవంశీ.. 'డూప్లికేట్ హెయిర్ ఉండే ప్రొడ్యూసర్' అంటూ కుబేర నిర్మాత కౌంటర్

టాలీవుడ్ ఎగ్జిబిటర్లు, ప్రొడ్యూసర్స్ గిల్డ్ మధ్య జరుగుతున్న 'పర్సంటేజీ సిస్టమ్' వివాదం ఇప్పుడు వ్యక్తిగత దూషణల స్థాయికి చేరుకుంది. నిర్మాత నాగవంశీ వేసిన సెటైర్లకు ఏషియన్ సునీల్ నారంగ్ ధీటుగా బదులివ్వడమే కాకుండా, ఆయన ఆహార్యంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. తాను 30 కి పైగా సింగిల్ స్క్రీన్లు కట్టానని, అవి బతకాలనే పర్సంటేజీ విధానం కోరుతున్నానని సునీల్ స్పష్టం చేశారు. ఆయన కుమార్తె జాన్వీ నారంగ్ కూడా తండ్రికి మద్దతుగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. కామెడీకి ప్రెస్‌మీట్లు పెట్టొద్దన్న నాగవంశీ.. 'డూప్లికేట్ హెయిర్ ఉండే ప్రొడ్యూసర్' అంటూ కుబేర నిర్మాత కౌంటర్(ఫో టోలు– ఝఝఝఎ ఎవశ్రీబస్త్రబ)

సింగిల్ స్క్రీన్స్ లో పర్సంటేజీ విధానం అమలు చేయాలనే అంశంపై ఎగ్జిబిటర్స్, ప్రొడ్యూసర్స్



మధ్య వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఏషియన్ సునీల్ నారంగ్ , శిరీష్ తో సహా పలువురు ఎగ్జిబిటర్లు ఇటీవల ప్రెస్ మీట్ నిర్వహించి.. తాము ఇబ్బందుల్లో ఉన్నామని, పర్సెంటేజ్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై బుధవారం సాయంత్రం టాలీవుడ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏషియన్ సునీల్ పై నిర్మాత నాగవంశీ పరోక్షంగా సెటైర్లు వేయడం హాట్ టాపిక్ అయింది. దీనిపై సునీల్ నారంగ్ తాజాగా స్పందిస్తూ.. నాగవంశీపై కౌంటర్లు వేశారు. సింగిల్ స్క్రీన్స్ చచ్చిపోతున్నాయని, అవి బతకాలంటే పర్సంటేజీ విధానం తీసుకురావాల్సిందేనని ప్రొడ్యూసర్ కమ్ ఎగ్జిబిటర్ సునీల్ నారంగ్ మంగళవారం జరిగిన ప్రెస్ మీట్ లో అన్నారు. కొన్ని సింగిల్స్ స్క్రీన్ థియేటర్లకు వస్తున్న కలెక్షన్ల వివరాలు బయటపెట్టారు. అయితే ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ మల్టీప్లెక్సులు కట్టే వ్యక్తి, సింగిల్ స్క్రీన్ల గురించి బాధపడటం ఉందని నాగవంశీ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఒక పెద్ద ప్రొడ్యూసర్, 300 మల్టీప్లెక్స్ స్క్రీన్స్ ఉన్న ఓ ఎగ్జిబిటర్.. సింగిల్ స్క్రీన్స్ బాధలు చెబుతుంటే వినడానికి నవ్వొచ్చినా ఏమీ చేయలేకపోతున్నాం. సీ సెంటర్ నుంచి బీ, ఏ సెంటర్ వరకు ఎక్కడ స్థలం కనిపిస్తే అక్కడ మల్టీప్లెక్స్‌లు కట్టేసి, సింగిల్ స్క్రీన్స్‌కు రావాల్సిన రెవెన్యూ రాకుండా చేస్తున్న ఆ ఎగ్జిబిటర్ సింగిల్ స్క్రీన్స్ కష్టాలు చెబుతుంటే హాస్యాస్పదంగా ఉంది. దయచేసి కామెడీలు చేయడానికి ప్రెస్ మీట్లు పెట్టకండి" అని నాగ వంశీ వ్యగ్యంగా మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రెస్ మీట్ గురించి సునీల్ నారంగ్ ఓ న్యూస్ ఛానల్ ఇంటర్వ్యూలో స్పందించారు. ఈ సందర్భంగా అసలు నిర్మాత నాగవంశీ పేరే తనకు గుర్తు లేదన్నట్లు మాట్లాడారు. పరోక్షంగా నాగవంశీ విగ్గు పెట్టుకుంటాడని వ్యాఖ్యానించారు. "ఒక ప్రొడ్యూసర్ ఉంటాడు కదా.. ఆయన పేరేంటి?.. స్పెక్ట్స్ పెట్టుకుని, బాల్డ్ హెడ్ వేసుకుని, డూప్లికేట్ హెయిర్ ఉంటది.. పాము.. సారీ.. నాగవంశీ.. ఆయన ఇందాక ఏదో అన్నాడు.. 'నేను ఎక్కడ స్థలం కనిపిస్తే అక్కడ మల్టీప్లెక్స్ కట్టేస్తా' అంట. నేను 30 సింగిల్ స్క్రీన్ థియేటర్స్ కట్టా.. ఇంకా 5 సింగిల్ థియేటర్లు కడుతున్నా. లిస్ట్ ఉంది, ఆయనకు చూపెట్టండి. అదనంగా 15 సింగిల్ థియేటర్లు బుకింగ్ చేస్తా. వాళ్లందరికీ బాగా రావాలని, ఏషియన్ సునీల్ అన్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567